01ATP30F_01ATP30F.qxd 30-09-2024 PM 10:57 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 01 అక్టోబర్ 2024 పేజీలు : 04

- పిడుగుపాటుతో మృతి చెందిన ఫ్యామిలీకి రూ.8.75 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేత
- పిడుగు పాటుతో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సవితమ్మ

# మాట ఇచ్చిన 24 గంటల్లోనే తక్షణ సాయం



బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెక్కును అందచేస్తున్న మంత్రి

**గోరంట్ల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

గోరంట్ల మండలం దిగువగంగంపల్లితాండాలో ఆదివారం తెల్లవారు జామున పిడుగుపాటుకు గురై మృతి చెందిన దశరథినాయక్ కుటుంబాన్ని మంత్రి సవితమ్మ పరామర్శించి వారి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. దిగువగంగంపల్లి తాండాలో జరిగిన అన్యాయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి మంత్రి సవితమ్మ తీసుకెళ్లి మంజూరు చేపించి హామీ ఇచ్చిన 24 గంటల్లోనే తక్షణ సాయం కింద ఎక్స్‌గ్రేషియా చెక్కును మంత్రి సవితమ్మ బాధిత కుటుంబానికి అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ అధికారులతో కలిసి దిగువగంగంపల్లి తాండాకు సోమవారం చేరుకుని మృతి చెందిన వారికి ఒక్కొక్కరికి 4 లక్షలు, పాడి ఆవుకు 37,500 చొప్పున మరణించిన ఇద్దరికి 8 లక్షలు, మరణించిన పాడి ఆవులకు 75 వేల రూపాయల చెక్కును దశరథినాయక్ కుమారుడు జగదీష్‌నాయక్‌కు మంత్రి సవితమ్మ చేతుల మీదుగా అందచేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ప్రమాదం ఏ రూపంలో వచ్చినా కూటమి ప్రభుత్వం ఆదుకునేందుకు ఎల్లవేళలా సిద్ధంగా వుంటుందన్నారు. మృతి చెందిన దశరశినాయక్ కుటుంబానికి ప్రభుత్వం రాబోవు రోజుల్లో సైతం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందచేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సిఐ గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఒ భాగ్యరేఖ, మండల టిడిపి నాయకులు అశ్వర్థరెడ్డి, సుబ్బారెడ్డి, చింతా భాస్కర్‌రెడ్డి, ఉత్తమరెడ్డి, బాలకృష్ణ, నరేష్, జయరాం, పసుపులేటి శ్రీనివాసులు, ఉమర్‌ఖాన్, నరేంద్రరాయల్, రాగిమేకలపల్లి గంగాధర్‌రెడ్డి, కమ్మవారిపల్లి శేఖర్, బెల్లాలచెరువు చంద్ర, హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచు సుధాకర్‌రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, జిల్లా కార్యదర్శి సురేష్, మల్లాపల్లి మహమ్మద్, స్థానిక నాయకులు రుద్రప్రకాష్, రామస్వామి, నరసింహులు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం వాయిదా

- పలు ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం....
- సమావేశం రద్దైన మంత్రి అధికారగణం హడావుడి....
- అధికారుల గైర్హాజరుతోనే వాయిదా... ఛైర్మెన్
- మంత్రి ఆదేశాలతోనే వాయిదా.... కమిషనర్

సమావేశంలో అధికారుల రాక కోసం వేచి ఉన్న ఛైర్మెన్, కౌన్సిలర్లు

తనిఖీలు చేపడుతున్న స్పెషల్ స్క్వాడ్ బృందాలు

**పెనుకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**

పట్టణ మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం సోమవారం వాయిదా పడింది. మున్సిపల్ ఛైర్మన్ ఉమర్ ఫరూక్ అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం 3.45నిమిషాలకు సమావేశం నిర్ణయించారు. సమావేశానికి ఛైర్మెన్ ఉమర్ ఫరూక్, వైస్ చైర్మెన్ సునీల్‌కుమార్, 18మంది కౌన్సిలర్లతో పాటు ముగ్గురు కోఆప్షన్ సభ్యులు సైతం సకాలంలో హాజరయ్యారు. అయితే నాలుగున్నర గంటల వరకు వేసి చూసిన సమావేశానికి కమిషనర్‌తో సహా ఏఒక్క ప్రభుత్వ అధికారి హాజరు కాకపోవడంతో చైర్మెన్ సమావేశాన్ని వాయిదా వేశారు. అయితే అత్యవసర సమావేశానికి కమిషనర్‌తో సహా ఒక్క అధికారి కూడా హాజరు కాకపోవడంతో కౌన్సిలరున్ల సంబంధిత సిబ్బంది ఆయోమయానికి గురయ్యారు. కౌన్సిల్ పరిధిలోని పలు అత్యవసర సమస్యలపై చర్చించేందుకు ఛైర్మెన్ అద్యక్షతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ప్రజా ప్రతినిధులు 21మంది సభ్యులు కాగా అధికారులు ఏ ఒక్కరూ కావడం పట్ల పాలకవర్గం తీవ్ర అసహనానికి గురైంది. అధికారులు హారు కాకపోవడానికి గల కారణాలు సైతం సమావేశ్నానికి హాజరైన పాలకవర్గానికి సమాధానం చెప్పే నాథుడి కరువు కావడంతో ప్రజా ప్రతినిధులు కంగుతిన్నారు. ఇది ఇలా ఉండగా సమావేశనికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, చేనేత జోలి శాఖ మంత్రి ఎస్ఎస్ సవిత హాజరకానున్నట్లు ముందుగా ప్రకటించారు. దీనితో ఉదయం నుండే మున్సిపాలిటి కార్యాలయం వద్ద అటు పోలీసులు, ఇటు మున్సిపల్ సిబ్బంది హడావుడి మొదలెట్టారు. సమావేశ ఏఏర్పాట్లు నిర్వమణలో సిబ్బంది తల మునకలయ్యారు. ఇది ఇలా ఉండగా సమావేశానికి అధికారులు హాజరు కాకపోవడంతో దాదాపు గంటసేపు వేచి ఉన్న ప్రజా ప్రతినిధులు సమావేశాన్ని రద్దుచేసి కార్యాలయం నుండి ఛైర్మెన్‌తో సహా కౌన్సిలరున్ల వెళ్లిపోయారు. సమావేశం రద్దు అయిన అర్థగంటకు మంత్రి అధికారగణం సమావేశ మందిరానికి వచ్చి హడావిడి చేశారు. స్పెషల్ స్క్వాడ్ తనిఖీ బృందం ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. సమావేశ మందిరాన్ని అణువణువు పరిశీలించారు. పోలీసులు పహారాకాశారు. తదనంతరం సమావేశం రద్దుయినట్లు మంత్రి సమావేశానికి రాదని తెలుసుకొని వెనుతిరిగారు. దీంతో ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లోపం కొట్టొచ్చినట్లు అక్కడ ఉన్న ప్రజలకు కనిపించింది. అత్యవసర సమావేశం ఎందుకు ఏర్పాటు చేసినట్టు తదనంతరం అధికారులు మూకుమ్మడిగా ఎందుకు హాజరు కాలేదో ప్రశ్నార్థకంగా మారింది. ఇదిలా ఉండగా కమిషనర్, ఛైర్మెన్లు సమావేశం వాయిదా వేయడానికి కారణాలు భిన్నంగా ప్రకటించడంతో సమావేశం వాయిదా వెనుక దాగివున్న చిదంబర రహస్యం ఏమిటో ఎవరికి అంతు చిక్కలేదు. అత్యవసర సమావేశం ఆకస్మికంగా అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నట్లు ముందుగా మీడియాకు కూడా సమాచారం ఇవ్వకపోవడం వల్ల పలు అనుమానాలకు తావిస్తున్నది.

### అధికారుల గైరహాజరుతోనే సమావేశం వాయిదా... ఛైర్మెన్

అధికారులు హాజరు కాకపోవడంతో అంజెండా లోని అంశాలను చర్చించలేకనే సమావేశం వాయిదా వేసినట్లు ఛైర్మెన్ ఉమార్‌ఫరూక్ మీడియాకు వెల్లడించారు. సమావేవానికి 18మంది కౌన్సిలర్లతో సహా ముగ్గురు కో ఆప్షన్ సభ్యులు హాజరయ్యారని తెలిపారు. అధికారులు గైర్హజరు కావడంతో విస్మయంగా ఉందన్నారు.

### మంత్రి ఆదేశాలతోనే సమావేశం వాయిదా.... కమీషనర్

రాష్ట్ర మంత్రి సవిత ఆదేశాల మేరకు సమావేశం వాయిదా వేసినట్లు కమిషనర్ గోరంట్ల శ్రీనివాసులు తెలియజేశారు. అనివార్య కారణాలవల్ల మంత్రి సమావేశానికి రాలేకపోయారని, అందువల్లే సమావేశం వాయిదా వేసినట్టు ఆయన తెలిపారు.

# దసరా తర్వాత తాడిపత్రి వెళ్తా..

## - అనుమతించకుంటే ఎస్పీ కార్యాలయం వద్ద కూర్చుంటా..! - కేతిరెడ్డి పెద్దారెడ్డి

**అనంతపురం సిటీ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

ఎస్‌పిని కలిసి వస్తున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి

ఎన్నికల తర్వాత తాడిపత్రికి వెళ్లేందుకు పోలీసులు అనుమతించడం లేదని దసరా తర్వాత తాడిపత్రికి వెళ్లి తీరుతానని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ జగదీష్‌ను సోమవారం ఆయన కలిశారు. తాడిపత్రికి వెళ్లేందుకు అవకాశం కల్పించాలంటూ వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఎన్నికల తర్వాత తాను తాడిపత్రి వెళ్లేందుకు కోర్టు ఆంక్షలు ముగిసినప్పటికీ ప్రతిసారి తాను తాడిపత్రి వెళ్లకుండా అడ్డుకుంటున్నారన్నారు. ముగ్గురు ఎస్పీలను కలిసినా ఆలోచిస్తామని చెబుతున్నారే తప్పా వెళ్లేందుకు అవకాశం కల్పించడం లేదని, తనకు తాడిపత్రిలో ఇల్లు ఉందని, తన కార్యకర్తలు ఉన్నారని, తన ఇంటిలో ఉంటూ కార్యకర్తలకు అందుబాటులో ఉండేందుకు ఆటంకం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్ని రోజులు బయట ఉండాలో కూడా పోలీసులుచెప్పడం లేదని పేర్కొన్నారు. ఒకవేళ టిడిపి నేతలతో అధికారులకు చెప్పించాలంటే మీడియా ద్వారా జేసి ప్రభాకర్‌రెడ్డి, జెసి అస్మిత్‌రెడ్డిలకు చెబుతానని ఆయన పేర్కొన్నారు. రాజకీయాలు వేరని కక్షలు వేరని రాజకీయం రాజకీయాలుగా చేయడం లేదని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యేలను నియోజకవర్గాల్లో తిరగనీయడం లేదని, దాడులు చేస్తున్నారని, ఇంతటి నీచ పరిస్థితులు గతంలో ఎప్పుడూ చూడలేదని ఆయన స్పష్టం చేశారు. మీరు చెప్పేది, మీరు చేసేది తిరిగి లెక్కా చారంతో చెబుతామని కాలమే వాటిని నిర్ణయిస్తుందని ఆయన పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రిలో ఇసుక తోలనీయం అంటున్నారని, మా వాళ్లే ఇసుక తోలుతున్నారు, మట్కా నిర్వహిస్తున్నారు, గంజాయి అమ్మకాలు చేస్తున్నారని స్పష్టంగా చెబుతున్నప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని, అసాంఘీక కార్యకలాపాలు చేస్తుంటే పోలీసు యంత్రాంగం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా తాను ఫ్యాక్టరీకి ఇసుక తోలుతున్నానని, మాజీ ఎమ్మెల్యే స్పష్టంగా చెబుతున్నారని, ఒక వేళ ఫ్యాక్టరీ అవసరాలకు ఇసుక అవసరమైతే అధికారుల ద్వారా అనుమతులు పొంది తోలవచ్చునని, తాను పోలీసులకు ఆధారాలతో ఫిర్యాదు చేసినా పట్టించు కోలేదన్నారు. అధికారం ఉంటే ఏమైనా చేయవచ్చు అనే రీతిలో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గత 25 సంవత్సరాలలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదని, అధికారులే ఆఫ్‌ది రికార్డుగా తమ వద్దేచెబుతున్నారన్నారు. అంతేకాకుండా ప్రతి నియోజకవర్గంలో పేకాట స్థావరాల నిర్వాహనతోపాటు ఇసుక అక్రమ రవాణా, గంజాయి అక్రమాలు, అక్రమ ఇసుక రవాణా, అనధికారికంగా బెల్టుషాపుల నిర్వహణ చేపడుతుంటమే కాకుండా నూతనంగా ఏర్పాటు చేయనున్న బ్రాందీషాపులను కూడా ఎవరూ టెండర్లు వేయలేని పరిస్థితిని ఆయా ప్రాంతాల ప్రజా ప్రతినిధులు కల్పిస్తుంటే వ్యవస్థలు ఏం చేస్తున్నాయని, వ్యవస్థ ఎక్కడికి పోతోందని ఆయన ప్రశ్నించారు. క లెక్టర్ ఎస్‌పిలు అసాంఘీక కార్యకలాపాలపై దృష్టి సారించాలని లేదంటే తామే రోడ్డుపైకి వస్తామని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా తాను తాడిపత్రికి వెళ్లేందుకు అనుమతి ఇవ్వండి లేదంటే తాను వెళ్తే అడ్డుకోవద్దని ఆయన పోలీసులకు సూచించారు. తాను తాడిపత్రికి వెళ్లే తప్పుడు ఆటంకం కలిగిస్తే ఎస్‌పి కార్యాలయం ఎదుటకు వచ్చి నిరసన వ్యక్తం చేస్తానని ఇక్కడే ఎస్‌పి ప్రాంగణంలోనే కూర్చుంటానని, ఆయన స్పష్టం చేశారు. తాను తాడిపత్రికి వెళ్తే లాండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ వస్తే వాటిని సరిదిద్దాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని సూచించారు. అంతేకాకుండా తాడిపత్రిలో బందోబస్తు నిమిత్తం వందల మంది పోలీసులను నియమించామని చెబుతున్నామని అయితే వైసీపీ కార్యకర్తలకు కానీ ప్రజలను కానీ అక్కడికి బందోబస్తు వచ్చిన సిబ్బందికల్పించడం లేదని ఒకవేళ మట్కా రాయుళ్లకు ఏమైనా రక్షణ కల్పిస్తున్నారేమోనని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా పోలీసు యంత్రాంగం తాను తాడిపత్రికి వెళ్లేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.

# కలెక్టరేట్‌లో పేట్రోల్ పోసుకొని వ్యక్తి హల్‌చల్

## -హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకన్న ఎస్‌పి

దస్తగిరి వివరాలను ఆరా తీస్తున్న డిఆర్‌ఓ,ఆర్‌డిఓ,సిఐలు

**శ్రీసత్యసాయిజిల్లా, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఓ వ్యక్తి సరాసరి ప్రజా సమస్యల పరిష్కార వేదిక వద్దకుచేరుకొని ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించి హాల్ చల్ చేయడం అటు అధికారులు,ఇటు ప్రజలను విస్మయానికి గురి చేసింది. సోమవారం ప్రజా సమస్యల పరిష్కారవేదిక (పిజెఆర్‌ఎస్) కార్యక్రమాన్ని అధికారులు నిర్వ హిస్తుండగా ఒక్కసారిగా తన భార్యతో కలసి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య కు యత్నించాడు. దీంతో అక్కడే ఉన్న పోలీస్ సిబ్బంది అతనిని అడ్డుకొని నీటితో స్నానం చేయించి అధికారులకు సమాచారం అందించారు. సమా చారం అందుకున్న డిఆర్‌ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖలు అక్కడకు చేరు కొని విచారించగా, పుట్టపర్తిమండలం, నిడుమామిడిగ్రామానికి చెందిన తనకు 38 సెంట్ల స్థలం ఉందని, దానిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలియజేశాడు. అయితే కొంత మంది గత ప్రభుత్వం నాయకుల అండదండలతో తన భూమిని కబ్జా చేశారని, ఈ విషయమై ఎన్నిమార్లు ఫిర్యాదుల చేసినా పట్టించు కోవడంలేదని ఆవే దన వ్యక్తం చేశాడు. కాగా, ఈ సంఘటన తెలుసుకున్న వెంటనే జిల్లా ఎస్‌పి వి.రత్న హుటాహుటిని సంఘటనా స్థలానికి చేరుకొని విచారించారు. ఒక దశలో సమస్య ఏదైనా ఉంటే అధికారులమైన తమకు నివేదించుకోవాలే తప్ప ఇలా భయపెట్టడానికి ప్రయత్నించడం ఏమిటని ఎస్‌పి ఆగ్రహం వ్యక్తం చేయగా, బాధితుడు అదే స్థాయిలో విరుచుకుపడుతూ తాను ఎన్నిమార్లు విఆర్‌ఓ,తహశీల్దార్ చుట్టూ కాళ్ళరిగేలా తిరిగిన పట్టించుకోవడం లేదని, ఇప్పుడు వచ్చి ఆగ్రహం వ్యక్తం చేయడమేమిటని ఆందోళన వ్యక్తం చేశాడు. అనంతరం డిఆర్‌ఓ, ఆర్‌డిఓలు తహశీల్దార్ అనుపను అక్కడకు పిలిపించి అతని సమస్య ఏమిటో చూసి పరిష్కరించాలని ఆదేశించారు. ఎస్‌పి భద్రతపై సమీక్షిస్తూ పోలీసు అధికారులు ఫిర్యాదు దారులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన పిదపనే లోపలికి పంపాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతంకాకుండా చూడాలని ఆదేశించారు.

సంఘటనా స్థలానికి చేరుకొని విచారిస్తున్న జిల్లా ఎస్‌పి వి.రత్న

# పెనుకొండలో నేతల నిశ్శబ్ద యుద్ధం..!!

- పట్టు సడలకుండా మంత్రి సవితమ్మ అడుగులు
- పట్టు బిగించేందుకు ఎంపి పార్థుడు వ్యూహాలు
- మధ్యలోనలుగుతున్న పార్టీ శ్రేణులు
- ఎన్నికల పోరు ముగిసినా ఆగని వర్గ వైఫల్యాలు
- పనులు కావాలంటే మామ (పార్థ)తో మాట్లాడండి అంటున్న మంత్రి
- ఇద్దరు నేతలు చేయి కలిపే రోజు కోసం పార్టీ శ్రేణులు

**అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో**

హిందూపురం ఎంపి బి.కె.పార్థసారథి

రాష్ట్ర మంత్రి సవితమ్మ

శ్రీ సత్యసాయి జిల్లాలోని పెనుకొండ నియోజకవర్గంలో ఇద్దరు ముఖ్య అధికార పార్టీ ప్రజాప్రతినిధుల మధ్య కోల్డ్ వార్ నడుస్తోంది. రాష్ట్ర మంత్రి సవితమ్మ, ఎంపి బికె.పార్థ సారధి మధ్య ఇప్పటికీ అంతర్గత విబేదాలు కొనసాగుతూనే ఉండడంతో క్రియాశీలక టిడిపి నాయకులు, కార్య కర్తలు, నలిగిపోతుండడం చర్చనీ యాంశంగా మారింది. ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి అధ్య క్షులుగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా, రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఎంపిగా కీలక పదవులు అధిరోహించిన బి.కె.పార్థసారధి పెనుకొండ కేంద్రంగా చక్రం తిప్పుతూ రావడం జరిగింది. దశాబ్దాలుగా ఒంటి చేత్తో రాజకీయాలు నడిపిన పార్థసారధికి మంత్రి సవితమ్మ రూపంలో మొదటిసారి సొంత పార్టీలో ప్రస్తుతం ఎదురుగాలి వీస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికలలో పెనుకొండ అసెంబ్లీ టికెట్ కోసం ఆయన గట్టిగా ప్రయత్నించారు. చివరకు సవితమ్మను టికెట్ వరించడంతో ఆ సమయంలో బికె మద్దతుదారులు అభ్యర్థుల నిరసన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఆ తర్వాత బికె.పార్థసారధికి హిందూపురం లోక్ సభ టికెట్ రావడం భారీ మెజార్టీతో గెలవడం జరిగింది. ఇదే సమయంలో ఎవరు ఊహించని విధంగా పెనుకొండ ఎమ్మెల్యేగా గెలిచిన సవితమ్మకు మంత్రి వర్గంలో స్థానం దక్కింది. ఈ నేపథ్యంలో పెనుకొండ నియోజకవర్గంలో పూర్తిగా పార్థ చేతిలో ఉన్న టిడిపి కార్యకర్తలు రెండు వర్గాలుగా విడి పోయారు. ప్రస్తుతం అధికారం చేతిలో ఉండడంతో మంత్రి వర్గంలో ఉన్న కార్యకర్తలు హాయిగా పనులు చేసుకుంటున్నారు అని అభిప్రాయం ఉంది. చిన్న చిన్న కాంట్రాక్టులు దక్కించుకుని ఆర్థికంగా బలపడుతున్నారు అని అభ్యర్థులు అంటున్నారు. అదే ఎంపి స్థాసారధి వర్గంలో ఉన్న కార్యకర్తల పనులు అసలు జరగడం లేదని కొందరు కార్యకర్తఉల, నాయకులు అసంతృప్తితో ఉన్నారు. టిడిపిలో దశాబ్దాలుగా క్రియాశీలక కార్యకర్తలుగా ఉన్న కొందరు మంత్రిని క లసి తమకు కాంట్రాక్ట్ పనులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశ్శారు. అందుకు స్పందించి మంత్రి మామ (పార్థ)తో ఫోన్ చేయించండి ఇస్తాను అని చెప్పినట్లు సమాచారం. ఇప్పుడున్న పరిస్థితుల్లో మామ చెప్పేది ఉ ండదు.. కోడలు చేసేది ఉండదు.. మన కర్మ ఇంతే అని పార్థసారధి వర్గీయులు వాపోతున్నట్లు తెలియవచ్చింది. ఎన్నికల ముందు ఇద్దరి మధ్య విబేదాలు ప్రస్తుతం కూడా కొనసాగుతున్నాయి. ఇద్దరు ముఖ్య నేతల మధ్య ఉన్న అంతర్గత విభేదాలతో కిందిస్థాయి కార్యకర్తలు, నాయకులు నలిగి పోతున్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో వంద రోజుల పండుగ చేసుకుంటున్నా ఇక్కడ మాత్రం పార్టీలో అధికారం ఉందనే ఆనందం పొందలేకపోతున్నామని కొందరు క ఆర్యకర్తలు చెబుతున్నారు. పెనుకొండ శాసనసభ నియోజకవర్గంలో ఎంఎల్‌ఏగా మంత్రిగా సవిత ప్రతిపాదించిన నాయకులు, కార్యకర్తలకే కాంట్రాక్టు పనులు, పదవులు దక్కుతున్నాయని, బికె.మద్దతుదారులను పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల మంత్రి సవిత నియోజకవర్గంలో పలు మండలాల్లో పర్యటించారు. ఈ సమ యంలో ఎంపి బి.కె.మద్దతుదారులలో మెజార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో అనాదిగా పార్థసారధి వర్గీయులుగా ఉన్నారు. మ ంత్రి వద్దకు వచ్చి పనులు ఇవ్వమని అడిగితే మామ(ఎంపి పార్థ)తో ఫోన్ చేయించండి అని చెప్పడంతో ఆయా కార్యకర్తలు జుట్టుపీక్కుంటున్నారు. అభిమానం చంపుకుని ఎంపి ఫోన్ చేయడం లేదని వారు చెప్పుకొచ్చారు. ఇటీవల నియోజకవర్గంలోని గోరంట్ల మండలంలో పలు అధికార కార్యక్రమాలు నిర్వహించారు. అదే రోజు మంత్రితోపాటు ఎంపి, కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇద్దరు ఎడమొహం పెడమొహంగానే ఉండిపోయారు. ఒకే వేధికపై ఇద్దరు ఉన్నప్పటికీ కనీసం మర్యాద పూర్వకంగా పలకరించుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. వంకలు, వాగుల్లోని ఇసుకను సొంత అవసరాల కోసం వాడుకోసం టిడిపి కార్యకర్తలు తరలిస్తే పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారని ఎంపి బికె.పార్థసారధి వేదికపై మంత్రి సవిత సమక్షంలోనే ఘాటుగా ప్రశ్నించారు. కాగా మంత్రిని ఏమి అనలేక ఎంపి పోలీసులపై చిందులు తొక్కారని ఒక వర్గం వారు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉండగా నియోజకవర్గంలో ఎక్కడ ఇసుక అక్రమ రవాణా జరగకూడదని ఈ విషయంలో అధికారులు కఠినంగా వ్యవహరించాలని మంత్రి గతంలో ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు ఇసుక తరలింపుకు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

### ఇద్దరి మధ్య విబేదాలు ఎన్నాళ్లు..?
### - కార్యకర్తలకు మంచి రోజులు ఎప్పుడు..?

మంత్రి సవిత, ఎంపి బికె.పార్థసారధి మధ్య గ్రూపు తగాదాలు ఇప్పట్లో సద్దుమనిగే అవకాశాలు కనిపించడం లేదు. దశాబ్ద కాలంగా టిడిపి టికెట్ కోసం సవిత, బికె.పార్థసారాధి పోటీ పడినా టికెట్ సవితను వరించింది. యువ నేత లోకేష్ పట్టుదలతో సవితకు టికెట్ వచ్చిందని అప్పట్లో ప్రచారం జరిగింది. అదే విధంగా ఎన్నికలకు ముందే సవితమ్మ చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలు కూడా టికెట్ ఇచ్చేందుకు ఒక కారణంగా చెబుతున్నారు. అంతేకాకుండా సవితమ్మ తండ్రి ఎస్.రామచంద్రారెడ్డి గతంలో టిడిపి ప్రభుత్వంలో మంత్రిగా పని చేయడంతో రాజకీయ నేపథ్యం కూడా ఆమె కలసివచ్చింది. ఈ క్రమంలో ఇక పెనుకొండలో పట్టు కోల్పోకూడదని భావించిన సవిత వ్యూహాత్మకంగా జనంలో ఉంటూ వారి అభిమానాన్ని సొంతం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. అదే విధంగా విశేష రాజకీయ అనుభవం ఉండి, అనేక పదవులు చేపట్టిన బికె.పార్థసారధి ఎప్పటిలాగా పార్టీ వగ్గాలు, అభిమానులు, కార్యకర్తలు తనతో కలసి రావాలనేపట్టుదలతో ఉన్నారు. ఇలాంటి ఇద్దరి వ్యూహాలు వారిని మరింత దూరంచేస్తున్నాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే పెనుకొండ టిడిపి కోటకు బీటలు ఏర్పడే ప్రమాదం ఉందని పార్టీ అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా ఈ ఇద్దరి వ్యవహార శైలి కార్యకర్తల మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తోంది. ఈ నేపథ్యంలో ఇద్దరు నేతల మధ్య కోల్డ్ వార్‌కు ముగింపు ఎప్పుడు, పార్టీ పండుగ వాతావరణం నెలకొనేదెన్నడు అనే ప్రశ్నలు నియోజకవర్గం వ్యాప్తంగా చర్చ జరుగుతోంది.

# వివాదంగా మారిన అనంతపురం ఎమ్మెల్యే ఉపసంహరణ వ్యవహారం

- హైదరాబాద్ నుంచి గన్‌మెన్లను వెనక్కి పంపిన ఎమ్మెల్యే..?
- మా వద్దకు రాలేదంటున్న జిల్లా పోలీసు అధికారులు
- వైసిపి నేత మహానంది రెడ్డికి గన్‌మెన్లు కేటాయింపుపై ఎమ్మెల్యే అలక
- ఎమ్మెల్యే నిర్ణయంతో ఇరకాటంలో జిల్లా పోలీసు అధికారులు

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

మహానందరెడ్డి (ఫైల్‌ఫోటో)

**అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన గన్‌మెన్ల ఉప సంహరణ వివాదం టీ కప్పులో తుఫాన్ అవుతుందా..? లేక వివాదం ముదురుతుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఆదివారం రాత్రి ఎమ్మెల్యే తన గన్‌మెన్లను ఉపసంహరించుకుంటూ వెనక్కి పంపినట్లు తెలిసింది. ఈ సంఘటన ఇటు పోలీసు వర్గాలలోనూ.. అటు అధికార తెలుగుదేశం పార్టీలోనూ తీవ్ర సంచలనంగా మారింది. ఒక అధికార తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఇలాంటి నిర్ణయం తీసుకోవడం జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. ఎమ్మెల్యే తన గన్‌మెన్లను వెక్కి పంపడానికి కారణం రాష్ట్రపు నియోజకవర్గానికి చెందిన వైఎస్ఆర్‌సిపి నేత మహానందరెడ్డికి గన్‌మెన్‌లను కేటాయించడమే అని తెలుస్తోంది. కోర్టు ఆదేశాలను, ఇతర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీసు అధికారులు తాజాగా వైసిపి నేత మహానందరెడ్డికి గన్‌మెన్లు కేటాయించినట్లు తెలుస్తోంది. క్రైం నెంబర్ 1823/ఎన్‌బి/2024 కింద ఈ నెల 27వ తేదిన గన్‌ఎన్‌లు కేటాయించాలని జిల్లా పోలీసు అధికారులు నిర్ణయం ఈ మేరకు ఇద్దరు గన్‌మెన్లను ఈ నెల 28వ తేదిన సంబంధిత పోలీసు అధికారులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా సెప్టెంబర్ 30వ తేదిన సోమవారం సంబంధిత గన్‌మెన్లను విధుల్లో చేరినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గన్‌మెన్‌ల ఉపసంహరణ వ్యవహారంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు నేరుగా ర ంగంలో దిగి ఫోన్ ద్వారా ఎమ్మెల్యేతో మాట్లాడినట్లు తెలుస్తోంది. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారా.. లేదా అన్నది తెలియటం లేదు. హైదరాబాద్ నుంచి తన గన్‌మెన్లను వెక్కి పంపాను ఇప్పుడు అవసరం లేదు రెండు రోజుల్లో అనంతపురం వస్తాను అప్పుడు మాట్లాడుతాను అంటూ ఎమ్మెల్యే దగ్గుపాటి జిల్లా పోలీసు అధికారులతో న్నట్లు తెలియవచ్చింది. ఈ పరిస్థితుల్లో ఎమ్మెల్యే గన్‌మెన్ల ఉపసంహరణ వ్యవహారం పూర్తిగా సమసిపోలేదని అర్థమవుతోంది. ఎమ్మెల్యే దగ్గుపాటికి, వైసిపి నేత మహానందిరెడ్డికి గతంలో ఉన్న వర్గ విబేధ్యాలు పరిశీలిద్దాం.. గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పు

## ఖరీఫ్‌లో రైతులు సాగుచేసిన పంటలను పరిశీలిస్తున్న ఏఓ సరిత

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త,

పంటలను పరిశీలిస్తున్న దృశ్యం

మండల వ్యాప్తంగా ఖరీఫ్లఓ రైతులు సాగుచేసిన పంటలను విలేజ్‌న అగ్రికల్చర్ అధికారులు రైతుల పొలాలలోకి వెళ్ళి రైతులు సాగుచేసిన పంటల వివరాలను క్రాప్ బుకింగ్‌ద్వారా రైతులు సాగుచేసిన వివరాలు నమోదు చేసుకొన్న అనంతరం ఈకేవైసి చేయించుకోవడం జరిగింది గ్రామాలలో రైతులు తాము వేసిన పంటలను ఫైనల్ వెరిఫీకేషన్ కార్యక్రమంను ఉన్నతాదికారులు ఏఓ సరితా గారికి గ్రామాలవారిగా పలు సర్వేనెంబర్‌లలో వేసిన పంటలను ప్రత్యేక యాప్‌ద్వారా ఫైనల్ వెరిఫికేషన్ కార్యక్రమం చేపట్టాలన్న అదేశాలమేరకు మండంలోని వేపులపర్తి,భైరసముద్రం గ్రామాలలో ఈక్రాప్‌బుకింగ్ వివరాలను రైతుల పొలాలలోకి వెళ్ళిపరిశీలించారు.

## దళితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుదాం కన్వినర్ శ్రీరాములు

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త,

కార్యక్రమంలో మాట్లాడుతున్న కన్వినర్

మండంలోని గొంచిరెడ్డివల్లిలో తహశీల్దార్ సుమతి అధ్యక్షతన జరిగిన సివిల్‌రైట్స్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తెలుగు దేశంపార్టి మండల కన్వినర్ పాలబండ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ దళితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుదాంఅని కన్వినర్ పాలబండ్ల శ్రీరాములు అన్నారు.మండల వ్యాప్తంగా వున్న దళిత సోదరులను వారికి ప్రత్యేక ప్రాదాన్యత ఇస్తున్నామని అన్నారు.అనంతరం తహశీల్దార్ మాట్లాడుతు దళితులపై జరుగుతున్న దాడులను అందరం ముకుమ్మడిగా ఖండించి వారికి న్యాయం జరిగేలా ప్రతిఒక్కరు కృషిచేయాలని అన్నారు.అనంతరం మాజి ఎంపిపి మంజుళ వన్నూరుస్వామి మాట్లాడుతూ దళితులంటే చిన్నచూపు చూడడం మాని వారిని అందరితో సమానంగా చూసినప్పుడే తళితుల్లో నేను దళితుడన్న భావన తొలగి పోతుందని అన్నారు.అధికారుల దళితులపట్ల ప్రత్యేక శ్రద్ధచూపి వారికి న్యాయం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవిందప్ప,హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు,అర్ఐ నాగిరెడ్డి,విఆర్ఓ మరిస్వామి,పంచాయితీ కార్యదర్శి కవిత,అంగన్‌వాడి కార్యకర్త తిప్పీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతహీ సేవా కార్యక్రమం

శెట్టూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

స్వచ్ఛతహీ సేవా కార్యక్రమం గురించి విద్యార్థులకు వివరిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ఎంపిపిఎస్ స్కూల్‌లో అన్ని పాఠశాలల విద్యార్థులకు (వ్యర్థాల నుంచి ఉపయోగపడే కళాత్మక వస్తువులు తయారు చేయడం), సాంస్కృతిక ఉత్సవం) కార్యక్రమంను ఎంపిడిఓ, తహశీల్దారు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు వారు వివిధ రకాలైన చెత్తతో కళాత్మక వస్తువులు తయారు చేసి ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నృత్యాలు, నటనలు ప్రదర్శించడం అందుకు వారికి బహుమతులు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచు ఉరాల కుమార్, ఉపసర్పంచు ఆంజినేయులు, స్కూల్ చైర్మన్ వి.లక్ష్మిదేవి, బిసి సెల్ అధ్యక్షులు నగేష్, నరసింహారెడ్డి, ఎంఈఓ శ్రీధర్, స్కూల్ హెచ్ఎం, అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు అంగన్‌వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదుపై అవగాహన సదస్సు

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

సభ్యత్వ నమోదుపై కార్యక్రమాన్ని వివరిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం నియోజకవర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో సమావేశాన్ని పార్టీ సీనియర్ నాయకులు, వివిధ మండలాల కన్వీనర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. సభ్యత్వం ఎలా చేయాలి, సభ్యత్వం ద్వారా కార్యకర్తలకు ఉపయోగాలను కూడా వివరించాలన్నారు.

## 14వ రోజు స్వచ్ఛతహీ సేవ

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఎన్ వి జి ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కళ్యాణదుర్గం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మున్సిపాలిటీ వార్డు శానిటరీ, పర్యావరణ ఇన్స్పెక్టర్ రాధిక, లక్ష్మినారాయణ, సతీష్ అవగాహన కల్పించారు. తదనంతరం ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ కె.శ్రీధర్ ఆధ్వర్యంలో సాయిబాబా గుడి పక్కన ఉన్న వార్డుల్లో ప్రతి ఇంటింటికీ తిరిగి చెత్తను, తడి పొడి చెత్తగా వేరుచేసి మున్సిపల్ వాళ్లు కేటాయించిన డస్ట్ బిన్‌లో చెత్తను వేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు ప్రజలను చైతన్యపరిచారు. వీధులెంట నినాదాలతో డ్రైనేజీ చెత్త వేయకు-దోమలకు ఇల్లు కట్టకు అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓలు డాక్టర్ శ్రీధర్, రవిశంకర్, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు 15 గొర్రెలు మృతి

గుత్తి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో ఆదివారం కురిసిన వర్షంలో పిడుగుపాటుకు 15 గొర్రెలు మృతి చెందగా మరికొన్ని గాయపడ్డాయి. గ్రామానికి చెందిన సుంకన్న, లాలెప్ప, రామాంజినేయులు తదితరులు గొర్రెలు మేపేందుకు వెళ్లగా ఈ సంఘటన చోటు చేసుకుంది. అదృష్టవశాత్తు గొర్రెలకాపర్లకు ప్రాణపాయం తప్పింది. సమాచారం తెలుసుకున్న గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరునారాయణ వారికి 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. పార్టీ అండగావుంటుందని ఆయన వారికి భరోసా కల్పించారు.

## శరన్నవరాత్రుల వేడుకలకు డిఎస్‌పికి ఆహ్వానం

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

డిఎస్‌పికి ఆహ్వానపత్రిక అందచేస్తున్న రామానందన్

విజయదశమి శరన్నవరాత్రుల వేడుకలకు హిందూపురం డిఎస్‌పి మహేష్‌కు సోమవారం లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ ఆహ్వానపత్రిక అందచేశారు. దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయంలో జరిగే పూజల్లో పాల్గొనాలని అదేవిధంగా ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వేడుకలు సజావుగా జరిగేలా చూడాలని డిఎస్‌పిని చైర్మన్ కోరారు.

## ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

హిందూపురం , సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ఎంపికైన జట్టుతో కమిటీ సభ్యులు

సత్యసాయి జిల్లా సీనియర్ పురుషుల ఫుట్‌బాల్ జట్టు ఎంపిక సోమవారం హిందూపురం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాల క్రీడా మైదానంలో జరిగింది. రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు సత్యసాయి జిల్లా పురుషుల సీనియర్ క్రీడాకారులు 30 మంది ఎంపికయ్యారు. ఎంపికైన వారికి క్యాంపులు నిర్వహించి తుది జట్టును ఎంపిక చేయడం జరుగుతుందని సత్యసాయి జిల్లా ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షులు అనిల్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి శేఖర్, కార్యదర్శి సలీం, రాఘవేంద్ర, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు సౌండ్ సిస్టం వితరణ

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

సౌండ్ సిస్టంను అందచేస్తున్న దృశ్యం

హిందూపురం పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లి ఎంపిపి పాఠశాలకు ముద్దిరెడ్డిపల్లికి చెందిన ప్రముఖ పట్టు చీరల వ్యాపారి అశ్వర్థనారాయణ సోమవారం సౌండ్ సిస్టంను అందచేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ 20 వేల రూపాయల విలువ చేసే సౌండ్ సిస్టంను అందించడం అభినందనీయమని దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రేమలత, లక్ష్మీదేవి, ప్రభాకర్, మక్తర్, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు

## శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేద్దాం

-లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్

లేపాక్షి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి ఆలయంలో ఈ నెల 3వతేదీ నుండి నిర్వహించనున్న శరన్నవరాత్రి ఉత్సవాలకు భక్తులు తరలిరావాలని ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్, కార్యనిర్వణాధికారి నరసింహమూర్తి తెలిపారు. శరన్నవరాత్రి ఉత్సవాలు పది రోజుల పాటు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరుగుతుందన్నారు. ఉత్సవాల్లో భాగంగా 3వతేదీన అమ్మవారు బాలాత్రిపురసుందరి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. 4న గాయత్రిదేవి అలంకారం, 5న అన్నపూర్ణేశ్వరిదేవి అలంకారం, 6న లలితాదేవి అలంకారం, 7న మహాలక్ష్మిదేవి అలంకారం, 8న రాజరాజేశ్వరి అలంకారం, 9న సరస్వతీదేవి అలంకారం, 10న దుర్గాదేవి అలంకారం, 11న దుర్గాష్టమి సందర్భంగా మహాచండి అలంకారం, అదేరోజు ఆయుధపూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 12న విజయదశమి సందర్భంగా మహిషాసురమర్ధినిగా అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని వారు పేర్కొన్నారు. శనివారం విజయదశమి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు గ్రామోత్సవం నిర్వహించి నంది విగ్రహం సమీపంలో శమీ పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు సుప్రభాతసేవ, 8 గంటలకు సప్తశతి పారాయణం, రుద్రాభిషేకం, శ్రీచక్రఅర్చన, తదితర విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## గుత్తి ఎస్ఐగా సురేష్ బాధ్యతల స్వీకరణ

ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

గుత్తి అర్బన్ సర్కిల్ ఎస్ఐగా సురేష్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. స్థానికంగా పనిచేస్తున్న నబీరసూల్‌ను బొమ్మనహాల్‌కు బదిలీ చేయడంతో ఆయన స్థానంలో గుంతకల్లు రూరల్ ఎస్ఐగా పనిచేస్తున్న సురేష్‌ను స్థానికంగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన సిఐ వెంకటేశ్వర్లును మర్యాద పూర్వకంగా కలిశారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు.

## రైతుల పొలాలకు దారి చూపండి

అమరాపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

తహశీల్దార్‌కు వివరిస్తున్న రైతులు

మండలంలోని కె.శివం, పేలుబండ గ్రామాల పరిధిలోని రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు దారి చూపి న్యాయం చేయాలని అమరాపురం తహశీల్దార్ మారుతిప్రకాష్‌కు సోమవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కె.శివరం గ్రామ పంచాయతీ పరిధిలోని రైతులకు గత 60 సంవత్సరాలుగా తమ పొలాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెళ్లే దాదాపు 160 ఎకరాల్లో పంటలు సాగు చేసుకునే వాళ్లమన్నారు. అయితే గత ఆరు సంవత్సరాలుగా కె.శివరం గ్రామానికి చెందిన కరియన్న, గంగన్నలు పొలాలకు దారి వదలకుండా అడ్డుపడడంతో రైతులు పంటలు సాగుచేయకుండా బీడు భూములుగా మారాయని తహశీల్దార్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన తహశీల్దార్ పరిశీలన చేసి దారి చూపడానికి కృషి చేస్తామని రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మల్లికార్జునప్ప, పేలుబండ ప్రసాద్, కాంతచారి, పరమేశ్వరప్ప, పుట్టశ్యామప్ప, కెంచప్ప, బసవరాజ్, తదితర రైతులు పాల్గొన్నారు.

## రాయదుర్గం రైల్వే వంతెనలను పూర్తి చేయండి

సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే కాలువ వినతి

రాయదుర్గం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే కాలువ

రాయదుర్గం పట్టణంలో అర్థాంతరంగా ఆగిపోయిన రెండు రైల్వే వంతెనలను పూర్తి చేయా లని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి విజ్ఞప్తి చేశారు. సోమవారం సాయంత్రం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ఆయన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం పాలనా కాలంలో రాయదుర్గం పట్టణ ప్రజల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని రెండు పై ఓవర్లను మంజూరు చేసిన విషయాన్ని ముఖ్యమంత్రికి గుర్తు చేశారు. రైల్వేశాఖ వారు చేయాల్సిన పనిని ఇప్పటికే పూర్తి చేశారన్నారు. రాష్ట్ర వాటాను వైసిపి ప్రభుత్వం విడుదల చేయని కారణంగా ఐదేళ్లుగా అర్ధాంతరంగా ఆగిపోయిన రెండు వంతెనలు దిష్టి బొమ్మల్లాగా దర్శనమిస్తున్నాయని వివరించారు. ప్రస్తుతం మళ్ళీ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నందువల్ల ఆ వంతెనల పనులను చంద్రబాబు పూర్తి చేస్తారన్న విశ్వాసం ప్రజల్లో ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాబట్టి వచ్చే ఆర్థిక సంవత్సరంలోనైనా వీటికి నిధులు మంజూరు చేసి పనులను తిగిరి ప్రారంభించాలని ఎమ్మెల్యే కోరారు. రాయదుర్గం-అనంతపురం రోడ్డులో నిర్మాణంలో ఉన్న వంతెనకు రూ.44కోట్లు, అలాగే రాయదుర్గం-కణేకల్లు రోడ్డులోని వంతెనకు రూ.35కోట్లు నిధులు అవసరమని ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు.

## బడి రుణం తీర్చుకుందాం..

- ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

బెలుగుప్ప, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ప్రధానోపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి ప్రధానోపాధ్యాయులు పుట్లూరు శ్రీనివాసరెడ్డి రూ.10 వేలు ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్‌కు అందజేశారు. వెంకటప్రసాద్ ప్రధానోపాధ్యాయున్ని దుశ్శాలువాతో సన్మానించారు. అందులో భాగంగా 1984-85 పూర్వ విద్యార్థులు ఆట స్థలానికి ఇనుముతోతయారు చేసిన రూ.25వేలు విలువ చేసే ఇనుప ఫినిషింగ్ అమర్చారు. ఆట స్థలంలో చదువుతున్న విద్యార్థులు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీల్లో చెత్త వేయవద్దు-దోమలకు ఇల్లు కట్టవద్దు

-పారిశుద్ధ్యం అమలుపై అవగాహన

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

పారిశుద్ధ్యంపై కాలనీవాసులకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

డ్రైనేజీలలో చెత్త వేయవద్దు-దోమలకు ఇల్లు కట్టవద్దు అనే నినాదంలో జాతీయ సేవా పథకంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పలు కాలనీల్లోని ప్రజలకు పారిశుద్ధ్యం అమలుపై అవగాహన కల్పించారు. స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంలో భాగంగా 14వ రోజున ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కో-అర్డినేటర్లు శ్రీధర్ కోనంకి,రవిశంకర్, సచివాలయ శ్యానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మినారాయణ, రాధిక, సతీష్‌లతో కలసి అనంతపురం రోడ్డులోని శ్రీ షిర్డిసాయిబాబా కాలనీలోని డ్రైనేజిలను శుభ్రపరచి, చెత్తను మున్సిపల్ డస్ట్‌బిన్నులోకి చెత్తను వేసే విధానాన్ని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డ్రైనేజీల్లో చెత్త వేయకు-దోమలకు ఇల్లు కట్టొద్దు అంటూ నినాదాలు చేస్తూ కాలనీల్లో ప్రదర్శన నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.

## పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా జనసేన వీరమహిళల దీపారాధన

కళ్యాణధుర్గం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

జనసేన వీరమహిలలు ఇంటిలోనే దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

తిరుపతి లడ్డులో జంతువుల అవశేషాలు కలపి అపవిత్రం చేసిన సంఘటనకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా కళ్యాణదుర్గం జనసైనికులు వీరమహిళలు ఇళ్లలోనే దీపారాధన కార్యక్రమాన్ని చేపట్టారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రాయశ్చిత్త దీక్షను పల్లె పల్లెకు తీసుకెళ్లాలన్న జనసేన అధిష్టానం పిలుపు మేరకు స్పందించి కళ్యాణదుర్గం ప్రాంతంలోని జనసైనికులు, వీరమహిళలు దీపారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జనసేన నాయకులు బాల్యం రాజేష్ తెలిపారు. దీపారాధనలో వీరమహిళలు శ్రావణి, జ్యోత్స్న, కల్పనలు పాల్గొన్నారు.

## ఈఒఆర్‌డి ఈశ్వరయ్య సేవలు ఆదర్శనీయం

చిలమత్తూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ఈఒఆర్‌డి ఈశ్వరయ్య సేవలు ఆదర్శనీయమని ఎంపిడిఓ నరేష్‌కృష్ణ అన్నారు. సోమవారం ఇఒఆర్‌డి పదవీవిరమణ పొందారు. మండల సర్పంచులు ఆయనకు ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ తనకు ఊహ తెలిసినప్పటి నుండి మా ఎదురింటిలో ఇఒఆర్‌డి వుండేవారని తనను ఆడించారని గుర్తు చేసుకున్నారు. తాను ఎంపిడిఓ స్థాయిలో వున్నా ఆయన నాకు చాలా విషయాల్లో ఆదర్శమన్నారు. సచివాలయం ఉద్యోగి ఎలాంటి మచ్చలేని ఆ అధికారిని ఆదర్శంగా తీసుకుని పేరు సంపాదించాలని సూచించారు. అనంతరం ఇఒఆర్‌డి దంపతులను సత్కరించి అంబేద్కర్ సర్కిల్ వరకు డప్పు వాయిద్యాలతో సాగనంపారు. ఈ కార్యక్రమంలో ఎఒ రామ్‌కుమార్, ఉపాధ్యాయులు అలీముల్లా, కార్యదర్శులు, సచివాలయం ఉద్యోగులు, సర్పంచులు తిరుమలేష్, శంకర్‌రెడ్డి, లక్ష్మీపతిరెడ్డి, మురళి, సంధ్య, బాబేనాయక్, బయపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఇఒఆర్‌డి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి.... కాలవ భరత్

రాయదుర్గం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న కాలవ భరత్....

విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు క్రీడా పోటీల్లోను రాణించాలని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్లో నియోజకవర్గం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలవ భరత్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా అధ్యాపకులు ఆయనన్ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తి ప్రతి ఒక్కరిలలో ఉండాలని, మనం విద్యతో పాటు క్రీడా స్ఫూర్తిని కూడా ముందుకు రాణించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి విద్యలో గాని, క్రీడాపోటీల్లో గాని ముందంజలో ఉండాలని ఆయన కోరారు. విద్యార్థిని విద్యార్థులు ఆటల్లో చెక్కగా రాణించి ఎన్నో బహుమతులు గెలుచుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## పోటీలలో జిల్లా ద్వితీయ బహుమతి అందుకున్న సనా సాఫియా

కణేకల్లు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

విద్యార్థిని అభినందన సభలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్

మండల పరిధిలోని జూనియర్ కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి సనసఫియాకు జిల్లా స్థాయిలో వక్రత పోటీలలో ద్వితీయ బహుమతి అందుకున్నారు. వీరికి ఆ కళాశాల ప్రిన్సిపల్ ఆంజినేయులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ కళాశాల ప్రిన్సిపల్ ఆంజినేయులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 27వ తేదీన కళాశాల స్థాయిలో స్వర్ణాంధ్ర మరియు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలను నిర్వహించామన్నారు. అందులలో ఫస్ట్, సెకెండ్, థర్డ్ వచ్చిన విద్యార్థులను జిల్లా స్థాయి కాంపిటీషన్స్‌కు ఎంపిక చేయడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో ఈ నెల 28వ తేదీన జరిగిన కాంపిటీషన్స్‌లో మన కళాశాల విద్యార్థి ఎస్ఎం.సనసఫియా(సెకండ్ ఇయర్ బైపిసి)స్వచ్ఛతా హి సేవా అనే అంశంపై నిర్వహించిన పోటీలలో జిల్లా స్థాయిలో సెకెండ్ ప్రైజ్ సాధించడం జరిగిందన్నారు. సోమవారం ఆ విద్యార్థిని గెలుపొందిన సర్టిఫికెట్, మెమెంటోతో కళాశాల ప్రిన్సిపల్ ఆంజినేయులు మరియు అధ్యాపక సిబ్బంది విద్యార్థిని అభినందించారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

విడపనకల్లు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటి తహశీల్దార్ చంద్రశేఖర్

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండాలని డిప్యూటి తహశీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ఆర్డీటి పాఠశాల ఆవరణలో అధికారులు, ప్రజాప్రతినిధులు అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి వుండడంతో పాటు సమస్యలపై స్పందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫథకాల వివరాలను అడిగి తెలుసుకోవాలన్నారు. ఎస్ఐ ఖాజాహుసేన్ ఉమెన్ సేఫ్టీయాప్‌పై అవగాహన కల్పించారు. ఆపద సమయంలో వున్న వారు 100, 112కు ఫోన్ చేస్తే వెంటనే పోలీసు సహాయం పొందవచ్చన్నారు. ప్రజలు తమ హక్కులను వినియోగించుకోవడంతో పాటు ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి వుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటి తహశీల్దార్ వేంకటేశ్వరప్రసాద్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఉమారాణీ, వైద్యాధికారి రాజేంద్ర, సీనియర్ అసిస్టెంట్ వన్నప్ప, గ్రామ రెవెన్యూ అధికారి ప్రహ్లాద, పంచాయతీ కార్యదర్శి మహబూబ్, సచివాలయం సిబ్బంది, మహిళా పోలీసులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉదారత చాటుకున్న జూనియర్ సివిల్ జడ్జి రాకేష్

పుట్టపర్తి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

విభిన్న ప్రతిభావంతులైన చిన్నారులకు విద్యాసామాగ్రిఅందిస్తున్న జూనియల్ సివిల్ జడ్జి రాకేష్

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి సివిల్ కోర్టు జడ్జి రాకేష్ విభిన్న ప్రతిభావంతులైన చిన్నారులకు విద్యాసామాగ్రిని అందజేసి తన ఉదారతనుచాటుకున్నారు. సోమవారం పుట్టపర్తిలోని భవిత కేంద్రాన్ని సందర్శించిన ఆయన అక్కడే ఉన్న చిన్నారులను ఆప్యాయంగా పలుకరించి వారితో కొద్ది సమయం గడిపారు. ఈ సందర్భంగా వారికి రూ.40 వేలు విలువ చేసే వివిధ స్టేషనరీ, క్రీడాసామాగ్రిని వితరణ చేశారు. అనంతరం జడ్జిరాకేష్ మాట్లాడుతూ, విభిన్న ప్రతిభా వంతులైన చిన్నారులనుచూసి మనస్సు చలించిందని, పిల్లలు బాగా చదువుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ స్టేషనరీ వస్తువులను వితరణ చేసినట్లు తెలియజేశారు.

## నేడు ఎమ్మ

03ATP30_03ATP30.qxd 30-09-2024 PM 11:28 Page 1



# నేడు ఇంటర్వ్యూలు...స్కూల్స్‌కు ఆఖరి రోజు...!

## - మంగళవారం సమగ్రశిక్ష కార్యాలయానికి రావాలని పిలుపు
## - స్పష్టత లేక గందరగోళానికి గురవుతున్న ఉపాధ్యాయులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

సమగ్రశిక్షలోని సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టుల భర్తీకి మంగళవారం ఇంటార్వ్యూలు నిర్వహించనున్నారు. అదే రోజు స్కూల్స్‌కు ఆఖరి రోజు కావడంతో ఆ రోజు ఇంటార్వ్యూలకు వెళ్లాలా? లేక ఇంటార్వ్యు లకు వెళ్లాలా? అన్నది స్పష్టత లేక ఇంటార్వ్యూలకు హాజరయ్యే ఉపాధ్యా యులు గందరగోళానికి గురవుతున్నారు. అనంతపురం జిల్లా సమగ్రశిక్ష కార్యా లయంలో ఏఎంవో, జీసీడీవో, అసిస్టెంట్ ఏఎంవో-ఉర్దూ, కన్నడ, అసిస్టెంట్ సీఎంవో, అసిస్టెంట్ ఐఈడీ, అసిస్టెంట్ అలెస్కో (సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ )పోస్టులలో పనిచేస్తున్న టీచర్లను మాతృశాఖకు రిప్యాట్రేషన్ చేసి ఆ ఏడు ఖాళీ పోస్టులకు సమగ్రశిక్ష అధికారులు ఆగస్టు 1వ తేదీ నోటిఫికేషన్ విడుదల చేశారు. అదే నెల 9వ తేదీ వరకు దరఖాస్తులకు గడువు ఇచ్చారు. మొత్తం 36 మంది అభ్యర్థులు 107 దరఖాస్తులు చేస్తున్నారు. అదే నెల 30న దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ జరిగింది. అందులో కేవలం 14 మంది అభ్యర్థుల (36 దరఖాస్తులు)ను ఇంటార్వ్యూలకు ఎంపిక చేశారు. వీరికి అక్టోంబర్ 1వ తేదీ (మంగళవారం) సమగ్రశిక్ష కార్యాలయంలో ఉదయయం 10ః30 గంటలకు జిల్లా కలెక్టర్, డీఈవో, ఏపీసీ, డైట్ ప్రిన్సిపాల్ కలిసి నిర్వహించే ఇంటార్వ్యలకు హాజరుకావాలని ఆ కార్యాలయం అధికారులు ఆ 14 మంది ఉపాధ్యాయులకు సమాచారం ఇచ్చారు. అయితే ఈనెల 3వ తేదీ నుంచి పాఠశాలలకు దసరా సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. ఈ నెల 2న గాంధీ జయంతి కావడంతో ఆరోజు ప్రభుత్వ సెలవు. అందువలన ఈ నెల 1వ తేదీ పాఠశాలలకు అఖరి రోజు కావడంతో ఆ రోజు ఉపాధ్యా యులు అందరూ పాఠశాలలకు ఖచ్చితంగా హాజరుకావాలనే నిబంధన వుంది. కానీ అదే రోజు ఇంటార్వ్యూలకు హాజరుకావాలని ఆ14 మంది ఉపాధ్యాయులకు సమగ్రశిక్ష అధికారుల నుంచి పిలుపు రావడంతో ఆ రోజు ఇంటార్వ్యూలు జరుగుతాయా? లేదా? అన్నది స్పష్టత లేక ఉపాధ్యాయులు గందరగోళానికి గురవుతున్నారు. ఈ విషయంపై వివరణ అడిగేందుకు వార్త విలేఖరి సమగ్ర శిక్ష ఏపీసీ నాగరాజుకు ఫోన్ చేయగా...ఇంటార్వ్యూలు జరుగుతాయా? లేదా? అన్న విషయం డీఈవోనే అడగండి అని సమాధానం ఇచ్చారు. అలాగే డీఈవో బి.వరలక్ష్మికి ఫోన్ చేయగా...ఇంటార్వ్యూలు, స్కూల్ ఆఖరి రోజు ఒకే రోజు కావడం వలన టీచర్లు అందరూ స్కూల్స్‌కు వెళ్లాల్సి వుంది. అందు వలన ఆ రోజు ఇంటార్వ్యూల సమయాన్ని మధ్యాహ్నం 2 గంటలకు మార్పు చేసినట్లు తెలిపారు.

# పదవీ విరమణ సభలో సేవలను కొనియాడిన ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు

## - సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు

అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త ప్రతినిధి

.ప్రభుత్వ మెడికల్ కళాశాల, సర్వజన ఆసుపత్రిలో, చెవి ముక్కు, గొంతు విభాగం ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ మంచి శ్రీధర్ రావు పదవి విరమణ సత్కార కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్.మాణిక్యరావు అధ్యక్షతన, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంచి శ్రీధర్‌రావు చేసిన సేవలను గురించి ప్రిన్సి పాల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు మాట్లాడుతూ.. కోవిడ్ సమయంలో డాక్టర్ మంచి శ్రీధర్‌రావు ప్రాణాలకు తెగించి అత్యుత్తమమైన సేవలను అందించారని, బ్లాక్ ఫంగస్ భారిన పడిన రోగులకు ఆపరేషన్ నిర్వహించి వారికి జీవితాన్ని ప్రసాదించారని, తను ఈ రోజు పదవీ విరమణ చెందడం ఈఎన్‌టి విభా గానికి తీరని లోటు అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ రామస్వామినాయక్ మాట్లాడు తూ.. రోగుల పట్ల అత్యంత ప్రేమతో, వైద్యం అందించడం, ఎవర్ని నొప్పిం చ కుండా, అత్యుత్తమ ఫలి తాలు తీసుకురా వడంలో, తన వృత్తి ధర్మాన్ని త్రికరణ శుద్ధిగా నిర్వర్తించడం శ్రీధర్‌రావు నైపుణ్యమని తెలిపారు. ఆచార్య డాక్టర్ మంచి శ్రీధర్ రావును శ్రీమతి పేథాలజీ ప్రొఫెసర్ ఆచార్య డాక్టర్ శైలను డాక్టర్ ఘనంగా సన్మానించారు.

సన్మాన గ్రహీత డాక్టర్ మంచి శ్రీధర్ రావు మాట్లాడుతూ.. అనంత వైద్య కళాశాలలో ఐదు సంవత్సరాల పాటు పని చేయడం చాలా ఆనందాన్ని కలిగించిందని, తోటి సహచర డాక్టర్లు స్నేహం, సాయం, సమన్వయం మరువలేనిదని తెలిపారు. ఈ సమా వేశంలో పూర్వ ప్రభుత్వ సర్వజన

మాట్లాడుతున్న డాక్టర్ మంచి శ్రీధర్‌రావు

మంచి శ్రీధర్‌రావు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ ఆచార్య డాక్టర్ నవీద్ అహ్మద్, వైస్ ప్రిన్సిపాల్‌లు నవీన్ కుమార్, షారోన్ సోనియా, శంసాద్ బేగం, తెలుగు మధుసూధన్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం కోశాధికారి డాక్టర్ వైఎంఎస్ ప్రసాద్, ఇతర డాక్టర్లు, డాక్టర్ కె.కొండయ్య, డా.సైదన్న, డాక్టర్ వేముల శ్రీనివా సులు, డాక్టర్ మనోరాజ్, డాక్టర్ ప్రేమ్‌కుమార్, డాక్టర్ జావేద్, డాక్టర్ ఎస్.శ్రీధర్, డాక్టర్ భీమసే నాచారి, డాక్టర్ సుచిత్ర శౌరి, డాక్టర్ రామస్వామి, డాక్టర్ శివశంకర్‌నాయక్, డాక్టర్ షబానా, ఎస్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి, పరదేశీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి

## - దరఖాస్తుల స్వీకరణకు నేడే ఆఖరు రోజు : సిడిపిఓ ఉమా శంకరమ్మ

శింగనమల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

వింగనమల ప్రాజెక్టు పరిధిలో అర్హులైన వారు అంగన్‌వాడీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తులు స్వీకరణకు నేడు( మంగళవారం) చివరి రోజు అని సిడిపిఓ ఉమాశంకరమ్మ తెలిపారు. ఆదివారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ అర్హులైన మహిళ అభ్యర్థులు దరఖాస్తులు పూర్తి చేసి సంబంధిత ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సమర్పించి రసీదు పొం దాలని ఆమె తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్త, మినీ అంగన్‌వాడీ కార్యకర్త, అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు దరఖాస్తులు చేసుకునేవారు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అభ్యర్థులు వివాహితులై స్థానికంగా నివాసం ఉండాలన్నారు. 01-07-2024 నాటికి దరఖాస్తు చేయు అభ్యర్థుల వయ స్సు 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాలు లోపు ఉండాలన్నారు. ఎ స్సీ, ఎస్టీ ప్రాంతాల్లో 21 సంవత్సరాలు నిండిన వారు లేని యెడల 18 సంవత్సరాలు నిండిన వారు సైతం అర్హులన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు కుల ధృవీకరణ పత్రం, నివాసం, పుట్టిన తేది, 10వ తరగతి మార్క్స్ మెమో, ఆధార్‌కార్డు, వికలాంగత్వం ఉంటే సంబంధిత పత్రాలు గెజిటెడ్ అధికారిచే ధృవీకరించిన పత్రాలను జత పర్చాలన్నారు. సిడిపిఓ వారు నిర్వహించే తెలుగు డిక్లరేషన్ పాస్ కావాలని తెలిపారు. శింగనమల ప్రాజెక్టు పరిధిలో గాంధీ నగర్ మినీ అంగ న్వాడీ వర్కర్ బిసి-బి, శింగనమల మండల పరిధిలో శింగనమల-2 అంగన్‌వాడీ హెల్పర్ బిసి-డి, గోవిందనాయుని పేట అంగన్‌వాడీ హెల్పర్ ఓసి, కల్లూరు-3 అంగన్‌వాడీ హెల్పర్ ఎస్సీ, కల్లూరు-4 హెల్పర్ బిసి-బి, రాఘు వేంద్ర కాలనీ అంగన్‌వాడీ హెల్పర్ ఓసి ఖాళీగా ఉన్నట్లు ఆమె తెలిపారు.

సిడిపిఓ ఉమా శంకరమ్మ

# సిఫార్సు బదిలీలకు మళ్లీ తెర లేపుతారా..?

## - మంత్రిగారూ.. మాట తప్పవద్దు..! : ఎస్‌టియు నేతల డిమాండ్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

గత ప్రభుత్వ హయాంలో వందల సంఖ్యలో సిఫార్సు బదిలీలు జరిగా యి. ఉపాధ్యాయులకు శాస్త్రీయ పద్ధతిలో జరిగే కౌన్సిలింగ్ విధానం కాదని ఆనాటి ప్రభుత్వం సిఫార్సు బదిలీలకు, ఇతర అక్రమ పద్ధతిలో బదిలీలకు తెరలేపింది. ఎన్నికలకు ముందు కూడా 650 బదిలీఉ సిద్ధం చేయగా ఎన్ని కల కోడ్ మూలంగా అని నిలిచిపోయాయి. నూతన ప్రభుత్వం వస్తూనే ఆ అక్రమ బదిలీలను రద్దు చేయడమే కాకుండా గౌరవ మానవ వనరుల శాఖ మంత్రి వర్యులు ఇక మీదట ఇలాంటి సిఫార్సు బదిలీలు చేయబోమని, చం ద్రబాబు తీసుకు వచ్చిన కౌన్సిలింగ్ విధాన స్ఫూర్తిని నిలబెడతామని తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు ఎన్. రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజినేయులు ఒక పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు.

# సిఫార్సు బదిలీల ప్రక్రియను తక్షణమే ఆపివేయాలి : ఏపిటిఎఫ్ నేతల డిమాండ్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ఏపిటిఎఫ్ జోనల్ సమావేశం అనంతపురం స్థాకి ఉపాధ్యాయ భవన్‌లో జోనల్ కార్యదర ఇశ సతీష్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.నరసింహులు జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్ హాజరై ప్రసంగిస్తూ.. గత ప్రభుత్వ హయాంలో వందల సంఖ్యలో సిఫార్సుల బదిలీలు జరిగాయి. ఉపాధ్యాయులకు శాస్త్రీయ పద్ధతిలో జరిగే కౌన్సిలింగ్ విధానం కాదని ఆనాటి ప్రభుత్వం సిఫార్సు బదిలీలకు ఇతర అక్రమ పద్ధతిలో బదిలీలకు తెరలేపిందని వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారు బి.వెంకటేషులు, రాష్ట్ర కౌన్సిలర్ జి.వి.రమణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి, జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప, జిల్లా నాయకులు చిదంబర రెడ్డి, మహేష్, ఓబులేసు, ఆంజినేయులు, రాప్తాడు ఓబులేసు, హిమగిరి ప్రసాద్, అడవిరాజు, గురుమూర్తి అక్కులన్న తదితరులు పాల్గొన్నారు.

# మినర్వా స్కూల్ విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన

క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న మినర్వా విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

నగరంలోని అశోక్ నగర్‌లోని మినర్వా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వి ద్యార్థులు ఫీల్డ్ విజిట్ నిర్వహించారు. విద్యార్థులను పొలాలకు తీసుకెళ్లి అవ గాహన కల్పించారు. కరస్పాండెంట్ భాస్క ర్‌రెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులు టీచర్ల పర్యవేక్షణలో హం పాపురం, గొల్లపల్లి గ్రామాల్లోని పలు వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. పలు పంటలు సాగు విధానం తెగుళ్లు వాటివాటి నివారణ అదే విధంగా డ్రిప్ స్ప్రింక్లర్ల వినియోగం తదితర అంశాలపై మహిళ ఉపాధ్యాయులు విద్యా ర్థులకు వివరించారు. అంతేకా కుండా ఔషధ మొక్కలను పరిశీలించి వాటిని ఏ విధంగా వాడుతారో వివరిం చారు. ప్రకృతి వ్యవసాయం తయారీ విధానాన్ని వివరించారు. ఈ సంద ర్భంగా కరస్పాండెంట్ జి.భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు నాలుగు గోడల మధ్య బోధన చేయడం కాకుండా క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా మరింత అవగాహన కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు ఫీల్డ్ విజిట్ ఆద్యంతం సరదాగా గడిపారు.

# .తనకు డీవైఈవో బాధ్యతలు తొలగించండి

## డీఈవో ఆఫీసులో లెటర్ అందజేసిన డీవైఈవో శ్రీదేవి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

.తనకు గుత్తి డిప్యూటీ డీఈవో (ఎఫ్ఏసీ) బాధ్యతలు తొలగించాలని శ్రీదేవి సోమవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో లెటర్ అందజేశారు. తాను పలు ఆనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాని, అలాగే పెద్దపప్పూరు ఎం ఈవో-1గా బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నానని, మరో ఐదు నెలల్లో పదవీ విరమణ పొందుతున్నానని డీవైఈవో శ్రీదేవి తన లెటర్‌లో పేర్కొంది. తనకు డీవైఈవో (ఎఫ్ఏసీ) బాధ్యతలు గత ఏడాది నవంబర్‌లో అప్పగించారని, అప్పటి నుంచి డీవైఈవో, ఎంఈవో-1 బాధ్యతలు నిర్వర్తిస్తున్నానని, పని ఒత్తిడి, అనారోగ్య సమస్యల కారణంగా గతంలో కూడా తనకు డీవైఈవో బాధ్యతలు తొలగించాలని డీఈవోను కోరానని, అప్పుడు తనకు డీవైఈవో బాధ్యతలు తొలగించలేదని, అందువలన ఆ బాధ్యతలను తొలగించాలని మరొక సారి డీఈవోకు లెటర్ పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. అయితే ఇందుకు డీఈవో స్పందిస్తుందా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

# డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ ప్రాయశ్చిత దీక్షకు సంఘీభావంగా ఆలయంలో దీపారాధన

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు విషయంలో నెలకొన్న వివాద పరిస్థి తుల్లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్ద తుగా జనసేన పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఆధ్వ ర్యంలో నాయకులు అనంతపురం నగం ంలోని శ్రీనివా సనగర్‌లో వున్న శ్రీవేం కటే శ్వరస్వామి ఆలయంలో సోమ వా రం దీపారాధన కార్యక్రమాన్ని నిర్వ హించి ఆయనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిసి వరుణ్ మా ట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్యాత్మికతకు కేంద్ర బిందువని అలాంటి దేవస్థానం తయారు చేసే లడ్డు ప్రసాదం విషయంలో అపశృతి దొర్లడం బాధాకరమన్నారు. లడ్డు విషయంలో నెలకొన్న వివాదం పరిష్క రించే దిశగా పవన్‌కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత దీక్షకు మద్దతుగా అనంతపురం జిల్లాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయసీమ ప్రాంతీయ మహిళా కన్వీనర్ పెండ్యాల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులు జయరాంరెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్య దర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు సంజీవరాయుడు, ఇండ్ల కిరణ్ కుమార్, సిద్ధూ, జిల్లా సహాయ కార్యదర్శులు జయమ్మ, అవుకు విజయ కుమార్, మొప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు సదానందనం, తదితరులు పాల్గొన్నారు.

దీపం వెలిగిస్తున్న టిసి వరుణ్

# ఈశ్వరమ్మ సేవలు మరువలేనివి : వైద్యాధికారి స్వాతిలక్ష్మి

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

సూపరైజర్ ఈశ్వరమ్మ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో గత 32 సంవత్సరాలుగా ప్రజలకు అంది ంచిన ఆరోగ్యసేవలను మరువలే నివని ప్రాథమిక ఆరోగ్యకే ంద్రం వైద్యాధికారి స్వాతిలక్ష్మి అన్నారు. సోమవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఈశ్వరమ్మ ఉద్యోగ విరమణ ఆత్మీయ సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ తన సర్వీసులో ఎటువంటి భేదాబిప్రాయాలు లేకుండా సిబ్బందిని అందరిని కలుపు గోలుగా చేసుకొని సకాలంలో ఉన్నాదికారులతో నిర్దేశిం చిన లక్ష్యాలను పూ ర్తిచేసి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి మంచి పేరుతీ సుకొచ్చారని కొనియా డా రు.అనంతరం ఈశ్వరమ్మ మాట్లడుతూ తన 32 ఏళ్ళ సర్వీస్‌లో ఎంతో మంది సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం వైద్యసిబ్బంది ఈశ్వరమ్మను పూల మాలలు, శాల వాలు,బొకేలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మోహ న్‌రావు, పీహెచ్ఎన్ చెన్నమ్మ,సూపర్వైజర్, స్టాఫ్‌ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులు, హె త్త్ అసిస్టెంట్ ధనుంజయ్య, శివానంద, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వరమ్మ ను సన్మానిస్తున్న వైద్యసిబ్బంది

# బి.కె.సముద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు

మాట్లడుతున్న ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాల యంలో సోమవారం పౌష్టికాహార మాసో త్సవాలు నిర్వహించా రు.ఈ కార్యక్రమానికి ముఖ్య అథి తులుగా ఎంపీపీ దాసరి సునీత, మండల ప్రత్యేక అదికారి శ్రీదేవి, ఎంపీడీఓ తేజోత్స్న పాల్గొన్నారు.ఈ సందర్భంగ స్వచ్ఛతహీసేవా 2024 కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను తెలియజేయడమైనది.అనంతరం స్వచ్ఛ తహీసేవా కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించారు.చిన్నారులకు అన్నప్రాశన చేశారు. ఐసీడిఎస్ ఆధ్వర్యంలో గర్భవ తులకు సీమంతాలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖ ఉద్యోగి పదవీ విరమణ

శివయ్యను సన్మానిస్తున్న అధికారులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

జిల్లా విద్యాశాఖ పరిధిలోని ఉర్దూ డిఐఎస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శివయ్య సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సాయంత్రం పదవీ విరమణ సన్మాన, వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈవో బి.వరలక్ష్మి, ఏపీసీ నాగరాజు, ఏసీ గోవిందనాయక్, డీవైఈవో శ్రీదేవి, డీసీఈబీ సెక్రెటరీ పురుషోత్తం బాబు, సూపరింటెండెంట్లు ఆదినారాయణ, లక్ష్మినాయరణ, సరళ కుమార్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది హాజరై ఆయన సేవలను కొనియడారు. అనంతరం ఆయన్ను ఘనంగా సన్మానించారు. అలాగే ఫించన్ మంజూరైన పత్రం వెంటనే అందజేయడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. శివయ్యను ఆఖరి రోజు తన ఇంటి వరకు డీఈవో వాహనంలో గౌరవంగా తీసుకెళ్లడంతో ఆయన అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బంగారు దుకాణంలో చోరీ

## - 20 లక్షల విలువల గల ఆభరణాలు ఆపహరించిన దుండగలు

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సిఐ నరేంద్రారెడ్డి

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పవిత్ర జ్యువెలరీ దుకాణంలో దొంగలు చొరబడి 20 లక్షల విలువగల బంగారం, వెండి ఆభరణాలు ఆపహరించుకు వెళ్లారు. ఇందుకు సంబంధించి యజమాని రామాచారి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు... సోమవారం ఆర్ధరాత్రి జ్యువెలరీ షాపుకు అనుకుని ఉన్న ఇంట్లోకి చొరబడ్డారన్నారు. చొరబడ్డ ఆ ఇంట్లో నుంచే కన్నం వేసి దొంగలు దుకాణంలోకి వచ్చారన్నారు. షాపులో ఉన్న 290 గ్రాముల బంగారం, కిలో వెండి ఎత్తుకెళ్లారన్నారు. ఉదయం షాపు తెరచి చూడగా బంగారు, వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చానన్నారు. నల్లమాడ సిఐ నరేంద్రారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని సీసి టివిలో నమోదైన దృశ్యాలు పరిశీలించారు. అవసరమైతే క్లూస్ టీం సభ్యులతో వేలిముద్రల సేకరించి, జాగీలాలను రప్పించి కేసును చేదిస్తామన్నారు.

**రెచ్చిపోతున్న దుండగులు :**

ఇటీవల దుండగులు దుకాణాలే లక్ష్యంగా చేసుకుని రెచ్చిపోతున్నారు. చుట్టు పక్కల నివాసంలేని దుకాణాల్లో చొరబడి ఉన్న మేరకు నగదు, వస్తువులు చోరీ చేసుకుని దర్జాగా వెళుతున్నారు. వైస్సార్ సర్కిల్‌లోని ఒక కొట్టులో, ఇటీవల హెచ్‌పి గ్యాస్ కార్యాలయం వద్ద ఉన్న మరో కిరాణా షాపులోకొ చొరబడి అందినకాడికి దొచుకుని వెళుతున్నారు. మండల కేంద్రంలో వరుసు చోరీలు చోటు చేసుకుంటున్నా వాటిని నియంత్రిచడంలో నిఘా విభాగం విఫలమైనట్లు సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తెలియకుండా పోలీస్ స్టేషన్‌లో ఎస్సై లేకపోవడం, గస్తీ నిర్వహణ సరిగా లేకపోవడం కూడా ఒక కారణం అంటూ బహిరంగంగా ప్రజలు చర్చించుకుంటున్నా రు. ఎప్పుడు ఎక్కడ దొంగలు చొరబడతారో అని బయం గుప్పిట్లో కాలం వెళ్లదీస్తున్నట్లు వాపోతున్నారు. ఇప్పటికైనా పోలీసుల ఉన్నతాధికారులు స్పందించి స్టేషన్‌లో ఎస్సైని నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

# పెన్నానదిలో శ్రీ భక్తాంజనేయస్వామి మూలవిరాట్ విగ్రహం చోరీ

## - పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆలయ ధర్మకర్త

తవ్వి శ్రీ భక్తాంజనేయస్వామి మూలవిరాట్ విగ్రహాన్ని అపహరించిన దుండగులు

దుండగులు అపహరించిన శ్రీ భక్తాంజనేయస్వామి మూలవిరాట్ విగ్రహం ఇదే.

పామిడి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

పెన్నానది నడిబొడ్డున వెలసిన శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయం నందు శ్రీ భక్తాంజనేయస్వామి మూలవి రాట్ విగ్రహం చోరీకి గురైన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. సంఘటనకు సంబందించి ఆలయ ధర్మకర్త సోమవారం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలిలా వున్నాయి.. పెన్నానది నడిబొడ్డున గల శ్రీ సీతా రామాజనేయస్వామి దేవాల యాన్ని 1938లో మా పూర్వీకులు నిర్మిం చారని నేటికీ నిత్యపూజలు, కైంకర్యాలను జరుపుతున్నామని తెలిపారు. గత రాత్రి దేవాలయం తలుపుకు ఉన్నటువంటి తాళాన్ని బద్దలుకొట్టి శ్రీ భక్తాంజ నేయస్వామి మూలవిరాట్ రాతి విగ్రహాన్ని తవ్వి దుండగులు అపహరిం చారన్నారు. జరిగిన సంఘ టనపై విచారించి దుండగులను గుర్తించి కఠిన ంగా శిక్షిస్తూ శ్రీ భక్తాంజ నేయస్వామి మూలవిరాట్ విగ్రహాన్ని అప్పటిం చాలని కోరారు. ఇదేక్రమంలో దేవాలయాల పరిరక్షణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. శ్రీ సీతారామాజంనేయస్వామి దేవాలయ ధర్మకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీ భక్తాంజనేయసా స్వామి మూలవిరాట్ విగ్రహం చోరీపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# శింగనమల ఎస్ఐగా శరత్ చంద్ర

.శింగనమల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

శింగనమల ఎస్ఐగా సోమవారం శరత్ చంద్ర బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగ ంగా ఆయన అనంతపురం విఆర్ నుంచి శింగన మల ఎస్ఐగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ఎవరైనా అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్య లు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఎస్ఐ శరత్ చంద్ర

# మొండెం సుధాకర్ యాదవ్ కుటుంబానికి అండగా టిడిపి

శింగనమల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలో నివాసం ఉంటున్న టిడిపి సీనియర్ కార్యకర్త మొండెం సుధాకర్ యాదవ్ గత మూడు రోజుల క్రితం గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సోమవారం సుధాకర్ యాదవ్ ఇంటికి విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె సుధాకర్ యాదవ్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ.. ధైర్యంగా ఉండాలని, సుధాకర్ యాదవ్ మరణం మీకుటుంబానికి, తెలుగుదేశం పార్టీకి తీరని లోటని, కచ్చితంగా తెలుగుదేశం పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాణాసంచా స్థావరాలపై పోలీసుల దాడి

తనకల్లు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొక్కంటి క్రాస్‌లో బాణా సంచా స్థావరాలపై ఎస్సై గోపి మరియు వారి సిబ్బంది తనిఖీ నిర్వహించారు. రాబ డిన విశ్వసనీయ స

04ATP30_04ATP30.qxd 30-09-2024 PM 11:11 Page 1



# సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానంలో నిలపాలి

## - ఎమ్మెల్యే రాజు, ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

.తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో మడకశిర నియోజ కవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలపాల్సిన బాధ్యత ప్రతి టిడిపి నాయకులు, కార్యకర్తలపై ఉందని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తె లిపారు. సోమవారం మడకశిర పట్టణంలోని మార్కెట ్యార్డులో జరిగిన నియోజ కవర్గ స్థాయి టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ..

గత తెలుగుదేశం పార్టీతోనే పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగి ందని, మళ్ళ అదే అభివృద్ధిని మేము కొనసాగిస్తామని చెప్పారు. వై సీపీ పాలనలో అన్ని శాఖలు నిర్వీర్యం చేసి, జగన్ తన స్వార్థం కోసం వాడుకున్నారని వివరిం చారు. కూటమి సూపర్ సిక్స్ పథకాల అమల్లో భాగంగా దీపావళికి మహిళలకు గ్యాస్ సిలిండర్లు అందిస్తామని చెప్పారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలు అండగా ఉండి 2024 ఎన్నికల్లో కనీవిని ఎరుగని రీతిలో కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేశారన్నారు. తెలుగు దేశం పార్టీ సభ్య త్వం తీసుకునే ప్రతి కార్య కర్తకు రూ.2 లక్షలు ప్రమాద భీమా వర్తిస్తుం దన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పు డూ అండగా ఉంటూ వారి అభి వృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివా స్మూర్తి, జిల్లా కార్యని ర్వహ కార్యదర ఇశ రాధాకృష్ణ, జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, కౌన్సిలర్లు, ఉమా శంకర్ పార్వతమ్మ, బలరాం, హను మంతు, శ్రీనివాసులు, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మం జునాథ్ ఐదు మండలాల కమిషనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్ లు, భూత్ ఇన్‌చార్జ్‌లు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మా ఊర్లో పౌరహక్కులకు భంగం..ఇంకా 2 గ్లాసుల పద్ధతే

## - గోరంట్ల మండలం వానవోలు దళితవాడలో పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమాలు
## - సిఐ శేఖర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు - హాజరైన జిల్లా ఎస్‌పి రత్న

చట్టాలపై అవగాహన కల్పిస్తుననజిల్లా ఎస్‌పి

కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఐ శేఖర్

గోరంట్ల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ఎస్‌పి మేడం గారు మా ఊర్లో ఇంకా రెండు గ్లాసుల పద్ధతి అమలవుతోందని మా పిల్లలకు వెంట్రుకల కటింగ్‌కు స్థాని కంగా చేయకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళుతున్నామని మా పౌరహక్కులకు భంగం వాటిల్లుత ోందని గోరంట్ల మండల వాన వోలు గ్రామంలోని దళితులు శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రత్న దృష్టికి తీసుకొచ్చారు. పౌరహక్కుల దినోత్సవం సందర్భ ంగా సిఐ శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా ఎస్‌పి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మా ట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించాలని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానంగా పిల్లలకు విద్య ఎంతో ముఖ్యమని వాటిని హద్దులు ఏర్పర్చి నెనుకబాటుతనానికి కారకులు కాకూడ దన్నారు. విద్యపై హక్కులు విధంచకుండా ఉన్నత చదువులు చదివిస్తే భవి ష్యత్తు బం గారువంత మవుతుందన్నారు. బిన్నత్వంలో ఏకత్వంతోనే రాజ్యాం గం రూ పాంతరం చెందిందని, 14వ ఆర్టికల్ నుండి 35వ ఆర్టికల్‌లోని ఏడు ప్రాథ మిక హక్కులను మనం వినియో గించు కునేందుకు పొందుపరి చార న్నారు. అనంతరం తహశీల్దార్ మారుతిప్రసాద్, ఎంపిడిఓ రఘునాథ్‌గుప్తా, స్థానిక సిఐ శేఖర్ బోయశేఖర్‌లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అన్ని రంగాల్లో ఎదిగి ముందుకు వస్తేనే లక్ష్యం సాధిస్తారన్నారు. విద్యా వంతులైతేనే సమా జంపై అవగాహన పెంపొందుతుందన్నారు. చట్టాలను సద్వినియోగం చేసు కుంటూ చట్టాలను అనుసరించి హక్కులను సాధించుకో వాలన్నారు. గ్రామ ంలో దళితుల పట్ల రెండు గ్లాసుల దోరణి అమలవు తోందని దానిపై ఎస్‌పి రత్న స్పందిస్తూ వచ్చే మూడు నెల ల్లో వీటి పరిష్కారం కోసంన కృషి చేస్తామని అధికారుల బృందాన్ని కేటా యించి వాటిని రూపుమాపేందుకు చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈ సందర్భ ంగా తెలుగుదేశం పార్టీ నాయకులు నాగరాజు ఎస్‌పి రత్నకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో ఎస్‌సి మాని టరింగ్ కమిటీ సభ్యులు రామాంజినేయులు, పైపల్లి గంగాధర, ట్రాన్స్‌కో ఎస్ఇ బాలకృష్ణ, టిడిపి నాయకులు నాగరాజు, లీడల్ అడ్వైజర్ సాయినా థ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు ప్రతి ఒక్క లబ్దిదారునికి ఇంటి వద్దకే అందించాలి

## - సచివాలయ సిబ్బంది, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలి - అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశం - పింఛన్ల పంపిణీలో పార్టీ శ్రేణులు పాల్గొనాలని సూచన

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

అక్టోబర్ 1వ తేది ప్రతి ఒక్క లబ్దిదారునికి ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని అనంతపురం అరర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. సచివాలయ సిబ్బంది అధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలని ఆయన ఒక ప్రకటన ద్వారా తెలియజేశ్శారు. ప్రభుత్వం ప్రతినెలా ఒకటో తేదిన ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ చేస్తోందన్నారు. మంగళవారం రోజు జరగబోయే పింఛన్ల పంపిణీలో మొత్తం సచివాలయ సిబ్బంది అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్క లబ్దిదారునికి ఇంటి వద్దకే వెళ్లి ఉదయాన్నే పింఛన్ అందించాలని సూచించారు. పార్టీ శ్రేణులు అంతా తమ డివిజన్ల పరిధిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొనాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఇప్పటి వరకు వరుసగా మూడు సార్లు తొలి రెండు రోజుల్లోనే 100 శాతం పింఛన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు పెంచి మరీ ఇంటి వద్దకే చేరుస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# డీఈఓ అక్రమాలకు అంతేలేదా..!

## - సమగ్ర శిక్షలోని సెక్టోరియల్ పోస్టుల ఇంటర్వ్యూలు క్లోజింగ్ డే రోజునా..! ఇదెక్కడి చోద్యం..! - ఫిల్టర్ చేయడానికా..! - అయినవారికి పోస్టింగులు ఇవ్వడానికా..! - బదిలీ ఉత్తర్వులు వచ్చేలోపలే దందా ముగించుకోవాలనా - నోటిఫికేషన్‌లో ఇచ్చింది ఏంటి.. ఇప్పుడు జరుగుతున్నది ఏంటి - వెరిఫికేషన్ జాబితా బహిర్గతం చేయాలి - దేనికోసం రిజెక్ట్ చేశారో బహిర్గతం చేయాలి - ఇంటర్వ్యూలు పోస్ట్ పోన్ చేసి మూడో తేది ఇంటర్వ్యూలు జరపాలి - నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ నేతల డిమాండ్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

.డిఇఓ అక్రమాలకు అంతే లేదా..అంటూ నవ్యాంధ్ర టీచర్స్ అసోషి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ ఆవేదన వ్యక్తం చేస్తూ.. సమగ్ర శిక్షలోని సెక్టోరియల్ పోస్టుల ఇంటర్వ్యూలు క్లోజింగ్ డే రోజునా.. ఇదెక్కడి చోద్యం అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రేపు ఉదయం 10:30 గంటలకు ఇంటరూవ్యలకు రండని పలువురికిపిలుపు వచ్చింది. మరి మధ్యాహ్నాం రం డని వారికి సమాచారం ఇచ్చారు. దూర ప్రాంతం వారు క్లోజింగ్ డే క ఆవున ఎలాగో రాలేదు. ఫిల్టర్ చేయడానికా.. అయినవారికి పోస్టింగ్‌లు ఇ వ్వడానికా ఇన్ని రోజులు లేనిది అంత ఆత్రంగా క్లోజింగ్ డే రోజున ఇంటర్వ్యూలు పెట్టా ల్సిన అవసరం ఏమి వచ్చిందని ప్రశ్నించారు..? ఇందలో ఆమ్యామ్యాలు తీవ్రంగా జరిగాయని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. బదిలీ ఉత్తర్వులు వచ్చేలోపలే దందా ముగించుకోవాలనా అంటూ ఉపాధ్యాయ లోకం ఎవరు పోతోందన్నారు. నోటిఫికేషన్‌లో ఇచ్చింది ఏంటి ఇప్పుడు జరుగుతున్నది ఏంటి నోటిఫజకేషన్‌కు భిన్నంగా ఇప్పుడు సాంకేతిక అర్హతలను అడగడంలో రిజెక్ట్ ఆలస్యం ఏమిటి అన్నారు. వెరిఫజకేషన్‌జాబితా బహిర్గతం చేయాలి, దేనికోసం రిజెక్ట్ చేశారో బహిర్గతం చేయాలన్నారు. ఇంటర్వ్యూలు పోస్ట్ పోన్ చేసి మూడో తేది ఇంటర్వ్యూలు జరపాలని డిమాండ్ చేశారు. అతేకా కుండా పర్సనల్ వెరిఫికేషన్ ఇప్పుడు లేకుండా వెరిఫజకేషన్ ముగిసిన అనంతరం సర్వ శిక్షకు సంబంధంలేని వ్యక్తులను తీసుకొని వెళ్లి వెరిఫజకేషన్ చేయించడంలోని ఆంతర్యం మతలబు ఏమిటని ప్రశ్నించారు. అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సర్టి ఫికేట్ వెరిఫి కేషన్ సమయంలో అక్కడ ఉన్న అధికారులు కంప్యూటర్ నాలెడ్జ్‌కు సంబంధించిన సర్టిఫికేట్ అడగలేదు. కాబట్టి ఆ సమయంలో కంప్యూటర్ సర్టిఫికే ట్‌ని ఇవ్వ లేదు. కానీ కంప్యూటర్ (పిటిడిసిఎ) సర్టిఫికెట్ ఉన ఆన అడగలేదు. కాబట్టి ఇవ్వబడలేదు. సర్టిఫికెట్ వెరిఫజకేషన్ చేసిన రోజున అన్ని అర్హతలు ఉన్నా యి మీ అప్లికేషన్ ఒకే అయిందని పరిశీల కులు చెప్పారు. ఆ తర్వాత కొన్ని రోజులు డీఈఓ వరలక్ష్మి అప్లై చేసిన అభ్యర్థులు లేకుండా సర్టిఫికెట్ వెరి ఫికేషన్ చేసి అర్హతలు ఉన్న వారిని కూడా అనర్హత చేయడం జరిగిందని దరఖాస్తుదారులు వాపోతున్నారు. ఏమి కారణం అని అడగ్గా మీకు కంప్యూ టర్ నైపున్యం లేదు కాబట్టి మిమ్మల్ని రిజెక్ట్ చేశ్శామని చెబుతున్నారు. నోట ్ఫికేషన్‌లో లేని అంశాలు ఇప్పుడు కావాలని అడగడం ఎంత మాత్రం సమం జసం అని ప్రశ్నిస్తే కావలిస్తే కలెక్టర్‌కు చెప్పుకోపోండని వచ్చిన వారి పట్ల ఎపిసి దురుసుగా ప్రవర్తించడం శోచ నీయంగా పేర్కొన్నారు. రేపటి రోజు జరిగే ఇంటర్వ్యూలను రద్దు చేసి, జాబితాలో బహిరంగపరిచి బాధితులకు న్యాయంచేయాలని, అక్టోబర్ మూడవ తేదిన పారద ర్శకంగా ఇంటర్వ్యూలు నిర్వహించాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ నేతలు డిమాండ్ చేశారు.

# వైద్య సేవలపట్ల నిర్లక్ష్యం వీడండి

## - రాత్రిళ్లు సైతం వైద్య సేవలు అందించండి - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

శింగనమల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సం దర్భంగా ఆమె వైద్యచికిత్సకు వచ్చిన రోగులు వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భ ంగా పలువురు పలు సమస్యలను ఎమ్మె ల్యే దృష్టికి తీసుకొ చ్చారు. ముఖ్యంగా రాత్రి పూట ఏదైనా ఎమర్జెన్సీ వస్తే డాక్టర్ కానరావడం లేదని జిల్లా కేంద్రానికి సూచిస్తున్నారని తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. కచ్చితంగా రాత్రిళ్లు వైద్యులు కచ్చిత ంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్‌కు తెలిపారు. ఆసుపత్రిలో ఎక్స్‌రే యంత్రాల మరమ్మ త్తులు చేపట్టి రోగులకు అందు బాటులోకి తీసుకురావాలని ఆమె అధికా రులను ఆదేశించారు. గత ఐదు సంవత్సరాలలో ఆసుపత్రి అభివృద్ధి గురించి వైకాపా ప్రభుత్వం పట్టిం చుకున్న దాఖలాలు లేవని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంచి నీటి కోసం ఆర్‌ఓ ప్లాంట్‌ను, విద్యు త్ సమస్య పరిష్కారం కోసం జనరేట ర్‌ను, సొంత నిధులతో మరమ్మత్తు చేయించి ప్రజలకు అందు బాటులోకి తెచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ సంద ర్భంగా ఆసుపత్రిలో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ జీతాల గురించి ఉన్నతాధికారులతో మాట్లాడి పిరష్కారానికి కృషి చేస్తానని ఆమె పేర్కొ న్నారు. ఆమె వెంట మాజీ జడ్పిటిసి శాలిని, టిడిపి సీనియర్ నాయకులు చిదానంద నాయుడు, మాజీ మండల కన్వీనర్ చిదంబర దొర, గుర్రం లక్ష్మినారా యణ, సి.వెంకటేష్, జి.సి.బాబు, చిన్న నాగముని, బోయ సత్యనారాయణ, బండి వెంకట నారాయణ, ఎన్.శంకర్‌నారాయణ, రాజా బాబు, ఎం.ఆది నారాయణ, కాయల సురేష్, అక్బర్, ముంతా వెంకటేష్, బండమీ దపల్లి కాయల రమణ, ఎరిస్వామి, రాజశేఖర్ యాదవ్, అధికారులు ఎంపిడి ఓ నిర్మలాకుమారి, ఇడిటి రామకృష్ణ, గైనకాలజిస్టు చంద్రకళ, పంచాయితీ కార్యదర్శి రామాంజినేయులు, విఆర్‌ఓ తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో పదవీ విరమణ మహోత్సవం

## - పదవీవిరమణ పొందిన ఉద్యోగులను సన్మానించిన జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

పదవీవిరమణ పొందిన ఉద్యోగిని సన్మానిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

పదవీవిరమణ పొందిన వారితో జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

పదవీ విరమణ ఉద్యోగుల ఆత్మీయ అభినందన సన్మా నసభ కార్యక్రమం ఒక వినూత్న ఆలోచన అని, ఇది ఆరుదైన మంచి జ్ఞాపకంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం పదవీవిరమణ పొందిన ఉద్యోగుల ఆత్మీయ అభినందన సన్మానసభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ శివ్‌నా రాయణ్‌శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజర య్యారు. కలెక్టర్ మాట్లాడుతూ పదవీ విరమణ చేస్తున్న అధికా రులు, సిబ్బందికి వారి కుటుం బసభ్యులకు ధన్య వాదలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన డిఆర్ ఒ, కలెక్టరేట్ ఎఒ లకు అభినందనలు తెలిపారు. సామూహికంగా నిర్వహించిన పదవీ విరమణ మహోత్సవం జీవిత కాలం గుర్తించుకునే అరుదైన కార్యక్రమ న్నారు. అక్టోబర్ నెల చివరి తేదీన నిర్వహించే పదవీ విరమణ ఉద్యోగుల ఆత్మీయ అభినందన సభ కార్య క్రమంలో అందరికి పెన్షన్ పత్రాలు ఇచ్చే విదంగా పనిచేస్తామన్నారు. అనం తరం పదవీవిరమణ పొందిన ఉద్యో గులను ఘనంగా సన్మానించి వారికి శాలువా, ఒక మొక్క, మెమొంటో అందచేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉమామహే శ్వరమ్మ, ఎస్‌సి కార్పోరేషన్ ఈడి సారయ్య, హెచ్ ఎల్‌సి ఎస్ఇ రాజశేఖర్, వివిధ శాఖల అధికారులు, పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

జిల్లాలోని వివిధ ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ వెంటనే చేపట్టి పనులను వేగవంతంగా పూర్తి చేయా లని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్‌హెచ్-544డి, ఏపి ట్రాన్స్‌కో, పవర్‌గ్రి డ్ కార్పోరేషన్, రైల్వే పరిధిలోని తుమకూరు-రాయదుర్గం కొత్తబిజి లైన్, ఏపిఐఐసి, తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణపై సంబ ంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఎన్‌హెచ్-544డి, ఏపి ట్రాన్స్‌కో, ఏపి జెన్‌కో, కమలపాడు పిఎస్‌పి, పవర్‌గ్రిడ్ కార్పోరేషన్, రైల్వే పరిధిలోని తుమకూరు -రాయదుర్గం కొత్తబిజి లైన్, ఏపిఐఐసి, తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ భూ కేటా యింపు ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలన్నారు. జాతీయ రహదారుల పను ల్లో వేగం పెంచాలన్నారు. వచ్చే వారంలోగా పనులు పురోగతిలోకి తీసుకరా వాలన్నారు. ఆయా శాఖల అధికారుల మ ధ్య సమన్వయం వుండాలని భూసేకరణ సజావుగా నిర్వహించాలని నివేది కలు సకాలంలో పంపిం చాల న్నారు. కోర్టు కేసులుమ పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, ఎన్‌హెచ్-ఏఐపిడి తరుణ్ కుమార్, మేనేజర్ మురళి, ఎన్‌హెచ్- ఆర్‌అండ్‌బి ఈఈ సుధాకర్‌రెడ్డి, ఏఇఇ రాఘవేంద్రరావు, కలెక్టరేట్ జి సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, తహశీల్దార్ బాలాజీ, పుణ్యవతి, పవర్‌గ్రిడ్ డిజిఎంలు రవికు మార్, వెంకటన్న, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలలుగా జీతాలు కోసం ఎదురుచూపులు...!

## కుటుంబ పోషణ కోసం నానా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు - ఈనెల 12న దసరా పండుగ - ఆలోపు అయినా జీతాలు మంజూరు అయ్యేనా? - ఇది సమగ్రశిక్షలో పనిచేస్తున్న ఉద్యోగుల పరిస్థితి - కేజీబీవీలకు రెండు నెలలుగా డైట్ బిల్లులు నిల్

సమగ్రశిక్ష జిల్లా కార్యాలయం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

.ప్రతి నెల ఉద్యోగులకు సక్రమంగా జీతాలు చెల్లించాల్సిన బాధ్యత ఆ శాఖ ఉన్నతాధికా రులదే. కానీ ఉద్యోగులకు గత రెండు నెలలుగా జీతాలు మం జూరు చేయకపోవడంతో కుటుం బ పోషణ కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. అనంతపురం జిల్లా సమగ్రశిక్ష పరిధిలో కేజీబీవీ, ఏఎంవో, అలెస్కో ప్లానింగ్, ఇంజనీరింగ్, సిఎంవో, ఐఈడీ విభాగాలతో పాటు జిల్లా కార్యాలయంలో దాదాపు 1500 వేల మంది ఉద్యోగులు రెగ్యులర్, కాంట్రా క్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో గత కొంత కాలంగా పనిచేస్తున్నారు. వచ్చే అరకొత జీతంతోనే ఉద్యోగులు వారి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. అయితే గత ఆగస్టు, సెప్టెంబర్ రెండు నెలల జీతాలు నేటికీ మంజూరు చేయకపోవడంతో ఇంటి అద్దె, పిల్లల స్కూల్ ఫీజు చెల్లించడం, నిత్యావసర వస్తువులు కొనుగోలు, తదితర వాటి కోసం ఉద్యోగులు నానా ఇబ్బందులు పడుతున్నారు.అయితే ఈ విషయం డీపీసీ-డీఈవో, ఏపీసీలకు తెలిసినా కూడా ఏమాత్రం పట్టిం చుకోవడం లేదని ఉద్యోగులు వాపోతున్నారు. ఆ ఇద్దరు అధికారులకు జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుంచి ప్రతి నెల జీతాలు సక్రమంగా వస్తాయి కాబట్టి వారికి తమ బాధలు అర్థం కావదని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హిందువులకు అతి పెద్ద పండుగ అయిన దసరా పండుగ మరొ పది రోజులు (ఈనెల 12వ తేదీ)లో వస్తుంది. కనీసం ఆ పండుగ లోపు అయినా తమకు జీతాలు మంజూరు చేస్తే తాము తాము కూడా ఇతరుల మాదిరిగా సంతోషంగా పండుగను జరుపుకుంటా మని, ఒకవేళ అప్పటికీ రాకపోతే ఆ రోజు కూడా కుటుంబం మొత్తం వస్తులు ఉండాల్సి వస్తుందని, అప్పులు చేద్దాము అంటే గత రెండు నెలలుగా కుటుంబ పోషణ కోసం చేసిన అప్పులే ఎక్కువ అయ్యాయని, అయితే తమకు అలాంటి పరిస్థితి రానివ్వ కుండా వెంటనే గత రెండు నెలల జీతాలు మం జూరు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. అదే విధంగా గత రెండు నెలలుగా 31 కేజీబీవీ లకు డైట్ బిల్లులు కూడా మంజూరు కాకపోవడంతో ఏజెన్సీ నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య ఒక్క అనం తపురం జిల్లాలోనే కాదు. రాష్ట్రం లోని అన్ని జిల్లాలో ఉందని ఉద్యోగులు వాపోతున్నా రు.

కె.విజయ్

**జీతాలు వెంటనే మంజూరు చేయాలి ః సమగ్రశిక్ష ఉద్యోగుల జేఏసీ జిల్లా ఛైర్మెన్ కె.విజయ్ :** గత ఆగస్టు, సెప్టెంబర్ రెండు నెలలుగా జీతాలు రాకపో వడంతో సమగ్రశిక్షలోని అన్ని విభాగాల ఉద్యోగులు కుటుంబ పోషణ కోసం తీవ్ర ఇబ్బ ందులు పడుతున్నారు. అంతే కాకుండా ఇటీవల వచ్చిన వినాయక చవితి, మిలాదున్ నబీ పండుగలకు కూడా ఆ యా పండుగలు జరుపుకోనే ఉద్యోగులు పండు గను జరు పుకోవడానికి ఇబ్బందులు పడ్డారు. అలాగే ఈనె ల 12న దసరా పండుగ కూడా వస్తుంది. ఆలోపు జీతాలు వెంటనే మంజూరు చేయాలి. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తాము.

ఏపీసీ నాగరాజు

**బడ్జెట్ వచ్చిన వెంటనే చెల్లిస్తాం ః సమగ్రశిక్ష ఏపీసీ నాగరాజు :** అనంతపురం జిల్లా సమగ్రశిక్షలో పనిచే స్తున్న అన్ని విభాగాల ఉద్యోగులకు గత రెండు నెలలు (ఆగస్టు, సెప్టెంబర్)గా జీతాలు, 31 కేజీబీవీలకు రెండు నెలల డైట్ బిల్లులు మంజూరు కాలేదన్న మాట వాస్తవమే. అయితే అతి త్వరలోనే బడ్జెట్ వస్తుంది. వచ్చిన వెంటనే జీతాలు, డైట్ బిల్లులు చెల్లిస్తాము.

# త్వరితగతిన అర్జీలను పరిష్కరించాలి - జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహిం చిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా జాయింట్ కల ెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జా యింట్ కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి 122 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పరిష్కరించాలని ఆయా శాఖల అధికారు లను ఆదేశించారు. ఎలాంటి పెండింగ్ వుంచకుండా అర్జీలను ఎప్పటికప్పుడు నాణ్యతగా పరిష్కరించాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అది కారులు, కలెక్టరేట్ సూప రింటెండెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు.